జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

కృష్ణ ఆదివారం 24 మే 2026 సంపుటి : 01 సంచిక : 150 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## దేశ అభివృద్ధిలో యువతే కీలకం

- ప్రపంచ దేశాలన్నీ భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని కోరుకుంటున్నాయ్
- దేశవ్యాప్తంగా 47 కేంద్రాల్లో జరిగిన 19వ రోజ్‌గార్ మేళా
- వర్చువల్‌గా 51వేల మందికిపైగా ఉద్యోగ నియామక పత్రాలు పంపిణీ
- భారత్ యువత, టెక్నాలజీ ప్రగతిపై ప్రపంచ దేశాలకు ఆసక్తి పెరిగింది
- రైల్వేలు, బ్యాంకింగ్, రక్షణ, ఆరోగ్యం, విద్య తదితర కీలక రంగాల్లో వారు కొత్త బాధ్యతలు చేపట్టబోతున్నారు
- "ప్రపంచం మొత్తం భారత యువతను చూసి ఎంతో ఆశాభావంతో ఉంది



## త్వరలో మరో విద్యా సంవత్సరం

- "తల్లికి వందనం" డబ్బులు రావాలంటే ఇలా చేయండి!
- ఈ ఏడాది తల్లికి వందనం నిధుల జమకు కసరత్తు
- ముందుగా మేల్కొంటేనే పథకం వర్తింపు

**అమరావతి**

రాష్ట్రంలో విద్యా రంగంలో మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ రంగం పటిష్ఠతకు పలు అంశాలను అమల్లోకి తీసుకొచ్చింది. పేద, మధ్య తరగతి వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో ఇంటింటా ఆనందం విరిసేలా కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకాన్ని ప్రవేశపెట్టింది. కుటుంబంలో ఉన్న పిల్లలందరినీ అర్హులుగా - మిగతా3లో

## ఆగస్టు 15లోపు రాష్ట్రవ్యాప్తంగా

# సంజీవని



- ఇంటినుంచే 74 రకాల వైద్య పరీక్షలు: సీఎం చంద్రబాబు
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా గొడ్డలి పార్టీ బుద్ధి మారట్లేదు
- సీబీఎన్ దగ్గర తోక తిప్పితే, ప్రజాహితం కోసం తోక కట్ చేస్తా
- 'సంజీవని' కార్యక్రమం వైఎస్సార్సీపీ తీరును తీవ్రంగా తప్పుబట్టిన సీఎం

**అమరావతి**

ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆగస్టు 15 లోపే రాష్ట్రవ్యాప్తంగా సంజీవని పథకం పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి ఒక ఏఐ డాక్టర్ ఉంటారని తెలిపారు. చిత్తూరు జిల్లా యాదమర్రి మండలం కంద్రిక గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వైఎస్సార్సీపీ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా గొడ్డలి పార్టీ బుద్ధి మారట్లేదన్నారు. "సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం. గొడ్డలి పార్టీ నెవర్ అగైన్' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. - మిగతా3లో



## భవ్య పథకం కింద 50 పారిశ్రామిక పార్కులు


- దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్రాలకు 4 నెలల గడువు : కేంద్రం
- తొలిదశలోనే 50 పారిశ్రామిక పార్కులకు అనుమతులు
- వసతుల కల్పనకు ఎకరాకు రూ.1 కోటి
- ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించే పార్కులకు ఎకరాకు రూ.50 లక్షలు
- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్

## శాసనసభ విప్ పదవికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా



- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసిన తర్వాత నిర్ణయం
- పోలవరం ఎమ్మెల్యే బాలరాజుకు పవన్ కళ్యాణ్ అక్షింతలు

## భవిష్యత్‌లో యుద్ధాలు కేవల సరిహద్దుకే పరిమితం కావు



- సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్
- భూభాగం, సముద్రం, గగనం, సైబర్, కాగ్నిటివ్ రంగాల్లో ఏకకాలంలో యుద్ధాలు
- కృత్రిమ మేధ, డ్రోన్లు, రోబోటిక్స్ భవిష్యత్ యుద్ధాల రూపురేఖలు మార్చుతున్నాయి
- వేగం, సాంకేతికతే విజయాన్ని నిర్ణయిస్తాయని స్పష్టం

## మున్సిపాలిటీల్లో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'



- 4 వారాలపాటు కార్యక్రమం నిర్వహణ
- పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లు ఊడ్చిన మంత్రులు
- డివైడర్లకు పెయింటింగ్ వేసి, మొక్కలు నాటిన మంత్రి నారాయణ

**అమరావతి**

రాష్ట్రాన్ని పరిశుభ్రంగా, డంప్‌యార్డ్ రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మున్సిపల్ వ్యవహారాల శాఖ నాలుగు వారాల ప్రత్యేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రి పి. నారాయణ తెలిపారు. విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని సాంబమూర్తి రోడ్డులో గల కూర్మయ్య బ్రిడ్జి వద్ద నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రారంభ కార్యక్రమాన్ని మంత్రి పి. నారాయణ, స్థానిక శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కే. పట్టాభిరామ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, - మిగతా3లో



## ప్రపంచ శ్రేయస్సు కోసం భారత్-అమెరికా కలిసి పనిచేస్తాయి

- నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో- ప్రధాని మోదీతో రూబియో భేటీ
- చర్చలు, దౌత్యం ద్వారా శాంతియుత పరిష్కారానికి భారత్ నిరంతరం మద్దతు ఇస్తుందని

## ఏపీలో కొనసాగుతున్న ఎండ తీవ్రత

- కృష్ణా జిల్లాలో అత్యధికంగా 45.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- రాష్ట్రంలో కొనసాగుతున్న ఎండల ప్రభావం
- 13 జిల్లాలోని 95 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు
- ఆదివారం పలు ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం



**అమరావతి**

రాష్ట్రంలో ఎండల ప్రభావం కొనసాగుతోంది. రెండ్రోజుల క్రితంతో పోల్చి చూస్తే తీవ్రత తగ్గినప్పటికీ, ఇవాళ (శనివారం) కూడా పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కృష్ణా జిల్లా కానుమోలులో అత్యధికంగా 45.8 డిగ్రీలు, అనకాపల్లి జిల్లా మాకవరపాలెంలో 45.5 డిగ్రీలు చొప్పున నమోదైంది. 13 జిల్లాలోని 95 మండలాల్లో 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రేపు (ఆదివారం) ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. అలాగే రేపు మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 45-46 డిగ్రీల వరకు, మన్యం, అల్లూరి, పోలవరం, కాకినాడ, అనకాపల్లి, కోనసీమ, - మిగతా3లో

# దేశ అభివృద్ధిలో యువతే కీలకం

దేశంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రోజ్‌గార్ మేళాలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ శనివారం 51 వేల మందికి పైగా యువతకు ఉద్యోగ నియామక పత్రాలను వర్చువల్‌గా పంపిణీ చేశారు. దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని యువతను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా నియామక పత్రాలు అందుకున్న యువతకు ప్రధాని అభినందనలు తెలిపారు. రైల్వేలు, బ్యాంకింగ్, రక్షణ, ఆరోగ్యం, విద్య తదితర కీలక రంగాల్లో వారు కొత్త బాధ్యతలు చేపట్టబోతున్నారని చెప్పారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో యువత కీలక భాగస్వాములుగా మారబోతున్నారని పేర్కొన్నారు. "ఈ రోజు దేశవ్యాప్తంగా వేలాది మంది యువతకు ఎంతో ముఖ్యమైన రోజు. 51 వేల మందికి పైగా యువకులు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్నారు. రాబోయే రోజుల్లో వికసిత్ భారత్ లక్ష్య సాధనలో మీ పాత్ర ఎంతో కీలకం. ఈ విజయానికి మీ కుటుంబ సభ్యులను కూడా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను" అని ప్రధాని మోదీ అన్నారు.

దేశ యువత సామర్థ్యంపై ప్రపంచ దేశాలకు విశేష నమ్మకం ఏర్పడిందని ప్రధాని వ్యాఖ్యానించారు. ఇటీవల తాను ఐదు దేశాల పర్యటన పూర్తి చేసుకుని వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆ దేశాల్లో రాజకీయ నాయకులు, అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో జరిగిన సమావేశాల్లో భారత్‌పై ఉన్న విశ్వాసం స్పష్టంగా కనిపించిందన్నారు. "ప్రపంచం మొత్తం భారత యువతను చూసి ఎంతో ఆశాభావంతో ఉంది. భారతదేశ సాంకేతిక ప్రగతి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ రోజు ప్రపంచ దేశాలన్నీ భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాయి. భారత యువతకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలు రావాలన్నదే మా లక్ష్యం" అని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత్‌లో పెరుగుతున్న సాంకేతిక భాగస్వామ్యాలను ప్రధాని వివరించారు. నెదర్లాండ్స్‌కు చెందిన ప్రముఖ సెమీకండక్టర్ సంస్థ ఆసూమీతో భారత టాటా గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని ప్రస్తావించారు. ఇది అత్యంత అరుదైన భాగస్వామ్యమని, దీని ద్వారా దేశంలో భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు.





అలాగే తదుపరి తరం సాంకేతిక పరిజ్ఞానానికి భారత్‌కు ద్వారాలు తెరుచుకుంటాయని అభిప్రాయపడ్డారు. స్వీడన్‌తో టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో భాగస్వామ్యాలు కుదిరాయని, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో సూపర్ కంప్యూటింగ్ రంగంలో సహకారం పెరుగుతోందని తెలిపారు. ఈ ఒప్పందాలన్నీ యువతకు కొత్త అవకాశాలను తీసుకురాబోతున్నాయని ప్రధాని అన్నారు.

అదేవిధంగా గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, క్రిటికల్ మినరల్స్, సస్టైనబుల్ మాన్యుఫాక్చరింగ్ రంగాల్లో భారత్ వేగంగా ముందుకు సాగుతోందని చెప్పారు. స్వీడన్, నార్వే, ఇటలీ వంటి దేశాలతో గ్రీన్ ట్రాన్సిషన్, సస్టైనబుల్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాలు పెరుగుతున్నాయని తెలిపారు. యూఏఈ, నార్వేతో కుదురుతున్న ఒప్పందాలు భారత్ షిప్‌బిల్డింగ్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తాయని చెప్పారు. రోజ్‌గార్ మేళా కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ ఉపాధి కల్పన లక్ష్యానికి ప్రతీకగా నిలుస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యువతకు పారదర్శకంగా, వేగంగా ప్రభుత్వ ఉద్యోగాలు అందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతోందన్నారు.

రోజ్‌గార్ మేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 18 విడతలుగా కార్యక్రమాలు నిర్వహించగా, సుమారు 12 లక్షల మందికి పైగా యువతకు నియామక పత్రాలు అందజేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈసారి ఎంపికైన అభ్యర్థులు రైల్వే, హోం వ్యవహారాలు, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, ఆర్థిక సేవలు, ఉన్నత విద్యా శాఖలతో పాటు పలు కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో చేరనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు గల యువతను ప్రధానంగా లక్ష్యంగా చేసుకుని రోజ్‌గార్ మేళాలను నిర్వహిస్తున్నారు. 8వ తరగతి, 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ అర్హతలున్న అభ్యర్థులతో పాటు నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ కింద శిక్షణ పొందిన వారికి కూడా అవకాశాలు కల్పిస్తున్నారు. దేశ యువత శక్తి, నైపుణ్యాలే భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెడతాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. యువతకు మరిన్ని అవకాశాలు, ప్రపంచ స్థాయి పరిజ్ఞానం, ఆధునిక రంగాల్లో ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

# భవిష్యత్‌లో యుద్ధాలు కేవల సరిహద్దుకే పరిమితం కావు

భవిష్యత్ యుద్ధాలు సంప్రదాయ పద్ధతులకు భిన్నంగా మల్టీ-డొమైన్ విధానంలో జరుగుతాయని భారత సాయుధ దళాల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్? అనిల్? చౌహాన్? వ్యాఖ్యానించారు. భూభాగం, సముద్రం, గగనం మాత్రమే కాకుండా సైబర్, కాగ్నిటివ్ వార్‌ఫేర్ వంటి రంగాలు కూడా యుద్ధాల్లో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక యుద్ధాలు ఇకపై కేవలం సైనిక బలం, సంప్రదాయ ఆయుధాలు లేదా ప్లాట్‌ఫామ్ ఆధారిత ఆపరేషన్లతో మాత్రమే పరిమితం కావని స్పష్టం చేశారు. శనివారం మహారాష్ట్రలోని అహిల్యానగర్ జిల్లాలో ఒక రక్షణ తయారీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ అనిల్ చౌహాన్ ఈమేరకు వ్యాఖ్యానించారు. కృత్రిమ మేధ (ఏఐ), డ్రోన్లు, రోబోటిక్స్, సైబర్ సిస్టమ్స్, ఆటోనమస్ ప్లాట్‌ఫామ్స్, అంతరిక్ష సాంకేతికతలు భవిష్యత్ యుద్ధాలకు నిర్ణయాత్మక రూపం ఇస్తాయని తెలిపారు. రానున్న రోజుల్లో సాంకేతికత, వేగం, ఆవిష్కరణలే విజయవంతమైన సైనిక ఆపరేషన్లను నిర్ణయిస్తాయని సీడీఎస్ తెలిపారు.

భవిష్యత్‌లో యుద్ధభూములు కేవలం భౌగోళిక ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావని, సమాచార నెట్‌వర్క్‌లు, డిజిటల్ ఎకోసిస్టమ్‌లు, సైబర్ మౌలిక వసతులు కూడా యుద్ధరంగాలుగా మారతాయని ఆయన హెచ్చరించారు. ఏ దేశం వేగంగా సాంకేతిక ఆవిష్కరణలు చేస్తుందో, రక్షణ ఉత్పత్తిని త్వరగా పెంచుతుందో, అలాగే తమ సాయుధ దళాలను కొత్త పరిస్థితులకు వేగంగా అనుగుణంగా మార్చుకుంటుందో ఆ దేశానికే వ్యూహాత్మక ఆధిక్యం లభిస్తుందని జనరల్ చౌహాన్ అన్నారు.



**వారిదే భవిష్యత్తు**

విశ్వాసానికి, ఆధ్యాత్మికతకు కేంద్రంగా పేరుగాంచిన షిర్డీ, నేడు రక్షణ రంగ తయారీ, సాంకేతిక ఆవిష్కరణలు, జాతీయ భద్రతకు కేంద్రంగా ఆవిర్భవించనుందని సీడీఎస్? జనరల్ అనిల్ చౌహాన్ అన్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించాలన్న? లక్ష్యం దిశగా ఎన్ఐబీఈ షిర్డీ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కాంప్లెక్స్ ముందడుగు వేయనుందని తెలిపారు. 'విక?సిత్ భారత్' నిర్మాణానికి ఇంజినీరింగ్ విద్యార్థులను, యువ ఆవిష్కర్తలు ముందుకు రావాలని చౌహాన్? కోరారు. "మార్పును సృష్టించే వారిదే భవిష్యత్తు. మీరే భారతదేశపు శక్తి. మీరే వికసిత్? భారత్ రూపశిల్పులు. ఎప్పుడూ ఒకటి గుర్తుంచుకోండి, సరైన మార్గంలో పయనించడం వల్ల తాత్కాలిక ఎదురుదెబ్బలు, కొన్ని ఒడిదుడుకులు ఎదురుకావచ్చు. కానీ అవన్నీ జీవితంలో సహజమే. దారిలో వచ్చే మలుపు, ఆ దారికి అంతం కాదు" అని ఆయన అన్నారు.

**ప్రైవేట్ రక్షణ రంగ విశ్వాసానికి నిబే గ్రూప్ ఒక ఉదాహరణ**

ఇదిలా ఉండగా, రక్షణ ఉత్పత్తిలో భారత్ సాధించిన పురోగతిని హైలైట్ చేస్తూ, దేశీయ రక్షణ తయారీ దాదాపు రూ. 1.27 లక్షల కోట్ల రికార్డు స్థాయికి చేరుకుందని సీడీఎస్ పేర్కొన్నారు. అలాగే, రక్షణ ఎగుమతులు రూ. 38,000 కోట్లు దాటాయని, భారత రక్షణ ఉత్పత్తులు ఇప్పుడు 100కు పైగా దేశాలకు చేరుతున్నాయని ఆయన తెలిపారు. క్షిపణి వ్యవస్థలు, మందుగుండు సామగ్రి, స్వయంప్రతిపత్తి గల ప్లాట్‌ఫారమ్‌లు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలో 'నిబే గ్రూప్?' చేస్తున్న కృషిని ఆయన ఉదహరించారు. భారత ప్రైవేట్ రక్షణ రంగంపై పెరుగుతున్న విశ్వాసానికి నిబే గ్రూప్? ఒక అద్భుతమైన ఉదాహరణ అని అభివర్ణించారు.

మరోవైపు, ఏ దేశానికైనా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని ఉత్పత్తి చేసే సామర్థ్యం అవసరమని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్?డీఓ) ఛైర్మన్ సతీశ్? కామత్ అన్నారు. ఐదు లక్షల 155 ఎంఎం ఆర్టిలరీ షెల్స్‌ను ఉత్పత్తి చేసే ఇలాంటి ప్లాంట్ దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడంలో దోహదపడుతుందని కామత్ అభిప్రాయపడ్డారు. ఈ సదుపాయం, అత్యంత కీలకమైన రంగంలో దేశాన్ని 'ఆత్మనిర్భర్' (స్వయం సమృద్ధి)గా మార్చడంలో సాయపడుతుందని తెలిపారు. ఇక, షిర్డీలోని నిబే రక్షణ ఉత్పత్తి సముదాయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా హాజరయ్యారు .

# చిన్నపిల్లల మిస్సింగ్ కేసులపై సుప్రీంకోర్టు ఆందోళన

దేశవ్యాప్తంగా పెరుగుతున్న చిన్నపిల్లల అదృశ్యం కేసులను తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు, వాటిని కిడ్నాప్? కేసులుగా నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తప్పిపోయిన పిల్లలను గుర్తించడంలో ఉన్న వ్యవస్థాగత వైఫల్యాలను సరిదిద్దడానికి, అక్రమ రవాణా (ట్రాఫికింగ్) నెట్‌వర్క్‌లను అరికట్టడానికి ఈ ఆదేశాలు ఇచ్చింది. 2011లో తమిళనాడులో కుమార్తెను పోగొట్టుకున్న ఓ వ్యక్తి దాఖలు చేసిన ప్రజాప్రయోజన వాజ్యంపై జస్టిస్ అసహనుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా, నిరంతరం పెరుగుతున్న పిల్లల అదృశ్యం కేసులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జస్టిస్? అమానుల్లా మాట్లాడుతూ, " చిన్న పిల్లల మిస్సింగ్ కేసుల్లో చాలా పెద్ద వ్యత్యాసం కనిపిస్తోంది. ప్రస్తుతం దాదాపు 47వేల మంది పిల్లలు ట్రేస్ కాకుండా మిగిలిపోయారు. గతేడాది ఈ సంఖ్య దాదాపు 10వేల మంది ఉండవచ్చు. ప్రతి సంవత్సరం ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతూనే ఉంది" అని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పిపోయిన పిల్లలు తరచుగా వ్యవస్థీకృత అంతర్-రాష్ట్ర అక్రమ రవాణా ముఠాల (సిండికేట్స్) బారిన పడుతున్నారనే క్షేత్రస్థాయి వాస్తవానికి సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. పోలీస్ యంత్రాంగం నిర్వహిస్తున్న 'క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్' డేటాబేస్, ఛైల్డ్ వెల్ఫేర్ అధికారులు నిర్వహిస్తున్న 'విశాల్ వాత్సల్య' డేటాబేస్ మధ్య సరైన సమన్వయం, ఏకీకరణ లేకపోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రమవుతోందని కోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో పిల్లల మిస్సింగ్ సమస్యను పరిష్కరించడానికి సర్వోన్నత న్యాయస్థానం తాత్కాలికంగా 5 కీలక ఆదేశాలను జారీ చేసింది. వివిధ సంస్థలు నిర్వహిస్తున్న డేటాబేస్?లను ఏకీకృతం చేయాలి. తద్వారా పోలీసులు, ఛైల్డ్? వెల్ఫేర్ కమిటీలు, జిల్లా బాలల రక్షణ విభాగాలు, బాలల సంరక్షణ కేంద్రాల మధ్య సమాచారం (రియల్-టైమ్) తక్షణమే బదిలీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. జిల్లాలో యాంటీ హ్యూమన్? ట్రాఫికింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినప్పటికీ, అవి పనిచేయడం లేదని లేదా కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఏహెచ్?టీయూలను తగిన అధికారాలు, అవసరమైన మౌలిక సదుపాయాలతో నాలుగు వారాల్లోపు పూర్తి స్థాయిలో పనిచేసేలా చేయాలని ఆదేశించింది ఒక బిడ్డ అదృశ్యమైనప్పుడు, అధికారులు దానిని ముందుగానే కిడ్నాప్? లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇలాంటి కేసులను కిడ్నాప్? నిబంధనల కింద నమోదు చేయడం వల్ల దర్యాప్తులో సీరియస్?నెస్? పెరుగుతుందని, విధానపరమైన అస్పష్టత వల్ల జరిగే ఆలస్యాన్ని నివారించవచ్చని అత్యున్నత ధర్మాసనం పేర్కొంది. పరిస్థితులు మానవ అక్రమ రవాణా లేదా వ్యవస్థీకృత నేర ముఠాల ప్రమేయాన్ని సూచిస్తున్నట్లయితే, దర్యాప్తు సంస్థలు ఆ కేసులను యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లకు బదిలీ చేయడానికి నాలుగు నెలలపాటు వేచి చూడకూడదని కోర్టు స్పష్టం చేసింది. రక్షించిన పిల్లలను సాధారణంగా 24 గంటల్లోపు వారి కుటుంబాలకు అప్పగించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఒకవేళ ఆ కుటుంబానికే అక్రమ రవాణా లేదా వేధింపులతో సంబంధం ఉందని ఆధారాలు ఉంటే, అప్పుడు ఆ పిల్లలను రాష్ట్ర ప్రభుత్వం, ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీలే చూసుకోవాలని పేర్కొంది.

రక్షించిన ప్రతి బిడ్డకు ఆధార్? నమోదు, ధ్రువీకరణ (వెరిఫికేషన్) జరగాలని, దీని వల్ల నకిలీలను నిరోధించడానికి వీలవుతుందని కోర్టు పేర్కొంది. పిల్లల ఆధార్?, పర్యవేక్షణను నిర్ధరించడానికి జిల్లా బాలల రక్షణ విభాగాలు (డీసీపీయూ) చురుగ్గా సమన్వయం చేసుకోవాలని ఆదేశించింది. ఈ కేసు విచారణ ఇంకా కొనసాగుతుందని, దేశవ్యాప్తంగా అధికారులు ఈ ఆదేశాలను ఎంత వరకు అమలు చేశారో పరిశీలించిన తర్వాత తదుపరి ఆదేశాలు ఇస్తామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు తదుపరి విచారణను 2026 ఆగస్టుకు వాయిదా వేసింది. 2011 సెప్టెంబర్? 19న చెన్నైలో తన కుమార్తె అదృశ్యం కావడంతో జి.గణేశ్? అనే వ్యక్తి మద్రాస్? హైకోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్? దాఖలు చేశారు. ఆ రోజే విరుగాంబాక్కం పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేయగా, ఎఫ్?ఐఆర్ నమోదు అయ్యింది. కానీ స్థానిక పోలీసులు, ఆ తర్వాత సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్? దర్యాప్తు చేసినప్పటికీ ఆ చిన్నారి ఆచూకీ లభించలేదు. చివరకు పోలీసులు ఈ కేసును 'అన్?డిటక్టబుల్'? (గుర్తించలేనిది)గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ సమర్పించారు. ఆ తర్వాత తండ్రి దాఖలు చేసిన ప్రొటెస్ట్ పిటిషన్?ను కొట్టివేశారు. మద్రాస్ హైకోర్టు కూడా 2025 మార్చిలో ఇందులో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. దీనితో బాధిత తండ్రి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ కేసులో అధికారులు, మద్రాస్ హైకోర్టు అనుసరించిన విధానంపై అభ్యంతరం వ్యక్తం చేసింది.

## ప్రపంచ శ్రేయస్సు కోసం
## భారత్-అమెరికా కలిసి పనిచేస్తాయి

ప్రపంచ శ్రేయస్సు కోసం భారత్- అమెరికా నిరంతరం కలిసి పనిచేస్తాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో నాలుగు రోజుల భారత పర్యటన నిమిత్తం శనివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో రక్షణ, వాణిజ్యం, ఇంధనం వంటి రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై ప్రధాని మోదీ విస్తృత చర్చలు జరిపారు. అలాగే, పశ్చిమాసియాలోని పరిస్థితిపై వాషింగ్టన్ దృక్పథాన్ని రూబియో మోదీకి వివరించారు. అయితే, చర్చలు, దౌత్యం ద్వారా శాంతియుత పరిష్కారానికి భారత్ నిరంతరం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. రక్షణ, వ్యూహాత్మక సాంకేతికతలు, వాణిజ్యం పెట్టుబడి, ఇంధన భద్రత, విద్య, ప్రజల మధ్య సంబంధాలతో సహా అనేక రంగాల్లో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన నిరంతర పురోగతి గురించి రూబియో ప్రధానికి వివరించారు. అంతకుముందు కోల్‌కతాలోని మిషనరీస్ ఆఫ్ ఛారిటీకి చెందిన మదర్ థెరిసా హౌస్‌ను రూబియో సందర్శించారు. అనంతరం దిల్లీకి వెళ్లిన ఆయన మోదీతో భేటీ అయ్యారు. ఆదివారం విదేశాంగ మంత్రి ఎస్? జైశంకర్ తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈనెల 25న ఆగ్రా, జైపూర్ నగరాలను సందర్శించనున్న రూబియో 26న దిల్లీలో జరిగే క్వాడ్ కూటమి విదేశాంగమంత్రుల సమావేశంలో పాల్గొనున్నారు.

## భవ్య పథకం కింద 50 పారిశ్రామిక పార్కులు



భారత్ ఔద్యోగిక్ వికాస్ యోజన (భవ్య) పథకం కింద 50 పారిశ్రామిక పార్కుల కోసం దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్రాలకు 4 నెలల గడువు ఇచ్చామని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. శనివారం (మే 23) నుంచి రానున్న నాలుగు నెలల్లోగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు దరఖాస్తులను సమర్పించొచ్చన్నారు. ఇందులోని 20 పారిశ్రామిక పార్కులకు తొలి రెండు నెలల్లో, మిగతా 30 పారిశ్రామిక పార్కులకు తదుపరి రెండు నెలల్లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవ్య పథకం తొలిదశలోనే ఈ మొత్తం 50 పారిశ్రామిక పార్కులకు అనుమతులను మంజూరు చేస్తామని, మిగతా 50 పార్కులకు తదుపరి దశలో అనుమతులు లభిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేటురంగ కంపెనీల సంయుక్త భాగస్వామ్యంతో ఈ స్కీం అమలవుతుందని పీయూష్ గోయల్ చెప్పారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈవివరాలను ఆయన చెప్పారు.

**నిధులు, ప్రాజెక్టుల కోసం రాష్ట్రాల మధ్య పోటీ**

భవ్య స్కీంలో భాగంగా 100 నుంచి 1000 ఎకరాల్లో ఉండే పారిశ్రామిక పార్కులను అభివృద్ధి కోసం చేపడతామని పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దీనికి ఎంపికయ్యే పారిశ్రామిక పార్కుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎకరాకు రూ.1 కోటి చొప్పున ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. పర్వత ప్రాంతాలు ఎక్కువగా ఉండే రాష్ట్రాల్లో 25 ఎకరాల్లో ఉండే పారిశ్రామిక పార్కులనూ భవ్య స్కీంకు ఎంపిక చేస్తామని చెప్పారు. ఈ పథకానికి కేంద్రం కేటాయించిన రూ.33,660 కోట్ల నిధులను, వీటితో ముడిపడిన ప్రాజెక్టులను దక్కించుకోవడానికి రాష్ట్రాలు ఒకదానితో ఒకటి పోటీ పడతాయని పీయూష్ గోయల్ అన్నారు. భూమి, నీరు, విద్యుత్ వంటి మెరుగైన సౌకర్యాలను కల్పించే రాష్ట్రాలే పెట్టుబడిదారులను ఆకర్షించే అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు. రాజస్థాన్, మహారాష్ట్ర, బంగాల్, హరియాణా వంటి రాష్ట్రాలు భవ్య స్కీంపై తీవ్ర ఆసక్తిని చూపుతున్నాయన్నారు.

**ప్రైవేటు భాగస్వామ్య ప్రాజెక్టులకు ఎకరాకు రూ.50 లక్షలు**

"రాష్ట్రాలు, ప్రైవేటు సంస్థలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకొని ప్రతిపాదనలను సమర్పించేందుకు అనుమతించే ఒక నిబంధన కూడా భవ్య పథకంలో ఉంది. ఇలాంటి సందర్భాల్లో భవ్య పథకానికి ఏదైనా ప్రాజెక్టు ఎంపికైతే, ఎకరాకు రూ. 50 లక్షలు చొప్పున ఆర్థిక సహాయాన్ని కేంద్ర సర్కారు అందిస్తుంది. రాష్ట్రాలు తమ దరఖాస్తులకు వేగవంతమైన ఆమోదం లభించేలా చూసేందుకు ఒక స్పెషల్ పర్పజ్ వెహికల్ (ఎస్‌పీవీ)ను ఏర్పాటు చేసి, ఒక ప్లానింగ్ అథారిటీని నియమించాలి. సింగిల్ విండో క్లియరెన్స్ యంత్రాంగాన్ని కూడా స్థాపించాలి.రానున్న మూడేళ్లలో ఈ 50 పారిశ్రామిక పార్కులు కార్యరూపం దాలుస్తాయని మేం ఆశిస్తున్నాం" అని పీయూష్ గోయల్ తెలిపారు.

**ఏమిటీ భవ్య పథకం?**

పరిశ్రమలు పెట్టాలనుకునే కంపెనీలకు సకల వసతులతో కూడిన పారిశ్రామిక ప్రాంతాలను అందించడమే భవ్య పథకం లక్ష్యం. కంపెనీ లేదా ఇన్వెస్టర్ కేవలం తమ యంత్రాలను తెచ్చుకుని, ఇక్కడ వెంటనే ఉత్పత్తిని ప్రారంభించుకోవచ్చు. రోడ్లు, నిరంతర విద్యుత్, నీటి సరఫరా, ఇంటర్నెట్ కనెక్టివిటీ, గిడ్డంగులు, కార్మికుల వసతి గృహాలు వంటివన్నీ ఈ పారిశ్రామిక పార్కుల్లో ముందే నిర్మించి ఉంటాయి. పర్యావరణ, స్థల అనుమతులు ముందే లభిస్తాయి. ఈ పథకం క్లస్టర్ ఆధారిత అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. పరిశ్రమలు, సరఫరాదారులు, సేవా ప్రదాతలను ఒకేచోటకు చేరుస్తుంది. తద్వారా దేశీయ సరఫరా గొలుసులను బలోపేతం చేస్తుంది. ప్రాంతీయ పారిశ్రామికీకరణను ప్రోత్సహిస్తుంది. లక్షలాది మందికి కొత్త అవకాశాలను సృష్టిస్తుంది. భవ్య పథకం తయారీ యూనిట్లు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు, తక్షణమే వినియోగించగల పారిశ్రామిక మౌలిక సదుపాయాలను కోరుకునే ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రయోజనాన్ని చేకూరుస్తుంది.

**15 లక్షల ఉద్యోగ అవకాశాలు**

రూ.33,660 కోట్ల భారీ బడ్జెట్‌తో రాబోయే 6 ఏళ్లలో (2026-27 నుంచి 2031-32 వరకు) భవ్య పథకాన్ని అమలు చేస్తారు. దేశవ్యాప్తంగా మొత్తం 100 అత్యాధునిక ఇండస్ట్రియల్ పార్కులను నిర్మిస్తారు. ప్రస్తుతం మొదటి 50 పార్కుల కోసం రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలను కేంద్రం ఆహ్వానిస్తోంది. ఈ పథకం అమలుతో దేశంలో ప్రత్యక్షంగా దాదాపు 15 లక్షల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా.

## పోలీస్‌గా నమ్మించి..
## 21 మంది మహిళలను మోసం చేసిన వ్యక్తి

**అహ్మదాబాద్:** నకిలీ ఫొటోలు, డాక్యుమెంట్లతో పోలీస్ అధికారిగా ఒక వ్యక్తి నమ్మించాడు. సుమారు 21 మంది మహిళలను మోసం చేశాడు. వారి నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేశాడు. కొందరు మహిళల ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. (ఝఱ జూశీంవం ఖం ఎశీజూ ఽబజూవం 21 ష్ఞీఎవఱ) గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. హిమాంశు అలియాస్ రాకీ పంచల్ పలు మ్యాట్రిమోనియల్, డేటింగ్ ప్లాట్‌ఫామ్‌లలో రిజిస్టర్ అయ్యాడు. ఏఐ టూల్స్ సహాయంతో నకిలీ పత్రాలు, ఐడీ కార్డులు సృష్టించాడు. గుజరాత్ పోలీస్ సైబర్‌క్రైమ్ విభాగానికి చెందిన ఎస్ఐగా పలువురు మహిళలను నమ్మించాడు. ఆర్థిక ఇబ్బందులు, విధుల నుంచి సస్పెన్షన్, ఐటీ రైడ్స్‌లో బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ వంటి అసత్యాలు చెప్పి, నకిలీ లేఖలు చూపించి సుమారు 21 మంది మహిళల నుంచి భారీగా డబ్బులు వసూలు చేశాడు. కాగా, అహ్మదాబాద్‌లోని నరోడా, నవరంగ్‌పురా ప్రాంతాలకు చెందిన మహిళలకు రాకీపై అనుమానం కలిగింది. వారిద్దరూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు చేయగా అతడి వ్యవహారం బయటపడింది. గుజరాత్‌తో పాటు మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రలో కూడా పలువురు మహిళలను అతడు మోసం చేసినట్లు పోలీసులు తెలుసుకున్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో నివసిస్తున్న అతడ్ని అరెస్ట్ చేశారు. మరోవైపు ముంబై సమీపంలోని నలసోపారా పోలీస్ స్టేషన్‌లో రాకీపై గతంలో ఒక అత్యాచారం కేసు నమోదైందని పోలీస్ అధికారి తెలిపారు. బెయిల్‌పై విడుదలైన అతడు మహిళలను లక్ష్యంగా చేసుకోవడాన్ని కొనసాగించాడని చెప్పారు. బెయిల్ ఖర్చుల పేరుతో అహ్మదాబాద్‌లోని నవ వడజ్ ప్రాంతానికి చెందిన మహిళ నుంచి రూ.50,000 తీసుకున్నట్లు తెలిసిందన్నారు. నరోడాకు చెందిన మరో మహిళ నుంచి రూ. 1.8 లక్షలు, నవరంగ్‌పురా మహిళను రూ. 80,000కు మోసగించాడని వివరించారు. ఇతర బాధిత మహిళలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# త్వరలో మరో విద్యా సంవత్సరం

-మొదటిపేజీ తరువాయి

నిర్ధారించింది. ఇందులో భాగంగా బడికి వెళ్లే ప్రతి విద్యార్థికీ రూ.15,000 చొప్పున నగదు జమచేస్తోంది. ఇందులో రూ.2,000 పాఠశాల నిర్వహణ, రూ.13,000 ఆ విద్యార్థి తల్లి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్న విషయం తెలిసిందే.

మరికొద్ది రోజుల్లో (జూన్‌లో) విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతోంది. ఈ క్రమంలోనే తల్లికి వందనం నిధులు జమ చేసేందుకు సర్కార్? కసరత్తు చేస్తోంది. ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదు జమ కావాలంటే ఆధార్ అనుసంధానం తప్పనిసరి. గత సంవత్సరం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో పలు జిల్లాలో చాలా మంది తల్లికి వందనం పథకానికి దూరమయ్యారు. వీరంతా బ్యాంకులు, ఆధార్ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చింది. లబ్ధిదారులు గతంలో పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా ముందస్తుగా బ్యాంకు అకౌంట్?తో ఆధార్ అనుసంధానం చేసుకోవాలని విద్యాశాఖ విజ్ఞప్తి చేస్తోంది.

గతేడాది నష్టపోయారిలా :

నంద్యాల జిల్లాలో గత సంవత్సరం అన్ని విద్యా సంస్థల పరిధిలో కలిపి 2,59,561 మందిని అర్హులుగా గుర్తించారు. వీరి కోసం రూ.308.90 కోట్లను సర్కార్? విడుదల చేసింది. బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం కాకపోవడంతో 17,437 మంది లబ్ధి పొందలేకపోయారు.

కర్నూలు జిల్లాలో 4,19,295 మందిని అర్హులుగా గుర్తించారు. ఇందుకోసం రూ.531.94 కోట్లు మంజూరు చేశారు. అయితే బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం కాకపోవడంతో 32,408 మంది విద్యార్థుల తల్లి ఖాతాలో నిధులు జమ కాలేదు.

కృష్ణా జిల్లాలోని 25 మండలాల్లో 1343 ప్రభుత్వ, 435 ప్రైవేట్ స్కూల్స్?, కాలేజీల్లో 2,36,384 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 1,89,195 మంది ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. కానీ 1,75,782 మంది విద్యార్థులకు సంబంధించి 1,25,965 తల్లుల ఖాతాల్లో రూ.224.29 కోట్లు జమయ్యాయి. బ్యాంక్ ఖాతాకు ఆధార్ అనుసంధానం కాకపోవడంతో మొత్తంగా 13,413 మందికి రూ.20.12 కోట్ల నిధులు అందుకోలేకపోయారు.



ఎన్టీఆర్ జిల్లాలోని 20 మండలాల్లో 913 ప్రభుత్వ, 1429 ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల్లో 3,33,937 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 2,60,004 మంది ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. కానీ కేవలం 2,36,984 మంది విద్యార్థులకు సంబంధించి 1,74,669 తల్లుల ఖాతాల్లో రూ.302.43 కోట్ల నిధులు జమయ్యాయి. తల్లుల బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఇతరత్రా కారణాల వల్ల 23,020 మంది పిల్లలు రూ.34.53 కోట్లు పొందలేకపోయారు.

బాపట్ల జిల్లాలో ఆధార్ అనుసంధానం కాక గతేడాది సుమారు 9 వేల మందికి నిధులు జమ కాలేదు.

**ఆధార్, బ్యాంక్ ఖాతా లింక్‌ను ఇలా సరిచూసుకోండి :**

ఈ పథకానికి అర్హులైన లబ్ధిదారులు సంబంధిత బ్యాంకుకు వెళ్లి పూర్తి వివరాలు తెలుసుకోవాలి. వెళ్లేముందు ఆధార్ కార్డు తీసుకుని వెళ్తే మంచిది.

బ్యాంకులో ఎన్‌పీసీఐ లింక్‌డ్ ఫారం లేదా ఆధార్ సీడింగ్ ఫారం తీసుకోవాలి. ఆధార్ సంఖ్య, బ్యాంకు అకౌంట్ వివరాలు, మొబైల్ నంబర్‌తో పాటు అవసరమైన సమాచారం నమోదు చేయాలి. దాన్ని బ్యాంకు సిబ్బందికి అందజేసి రసీదు పొందాలి. ఎన్‌పీసీఐ అనుసంధానమయ్యాక ఫోన్ నంబర్‌కి సంక్షిప్త సందేశం వస్తుంది.

మీ అకౌంట్ ఆధార్‌కు లింకు కాకుంటే ఆధార్ జిరాక్స్‌పై సంతకం చేసి సమర్పించాలి. ఎస్ఎంఎస్ ద్వారా నిర్ధారణ సందేశం వస్తోంది.

ఆన్‌లైన్‌లో 'యూఐడీఏఐ' అధికారిక ఆధార్ వెబ్‌సైట్లోకి వెళ్లి "మై ఆధార్ నుంచి ఆధార్ సర్వీసెస్" ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. ఆధార్ లింక్ సర్వీసెస్ ఆప్షన్ తీసుకొంటే లాగిన్ వస్తుంది. అక్కడ 12 అంకెల ఆధార్ నంబర్, క్యాప్చర్ కోడ్ ఎంటర్? చేయాలి. వెంటనే రిజిస్టర్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. దాన్ని సబ్మిట్ చేయాలి. ఇలాచేస్తే ఆధార్‌కు ఏ బ్యాంకు లింక్ ఉందన్న సమాచారం కనిపిస్తుంది. లింక్ లేకుంటే సంబంధిత బ్యాంకులో సంప్రదిస్తే అనుసంధానం చేస్తారు.

# ఏపీలో కాలుష్యరహితంగా గోదావరి పుష్కరాలు

రాష్ట్రంలో గోదావరి పుష్కరాలను కుంభమేళాను తలపించేలా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. అందులో భాగంగా వచ్చే ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ వినూత్న ఏర్పాట్లు చేస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ కుంభమేళాలో అనుసరించిన విధానాన్ని ఇక్కడ అమలు చేయాలని నిర్ణయించారు.

తాజాగా గోదావరి పుష్కరాలను కాలుష్య రహితంగా నిర్వహించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన సందర్భంగా నేడు(శనివారం) ఏర్పాట్లను మంత్రి పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి.నరసింహ కిషోర్, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి ఆయన ఏర్పాట్లు పరిశీలించారు.

**గోదావరి పుష్కరాల నిర్వహణపై సమగ్ర సమీక్ష**

గోదావరి పరీవాహక ప్రాంతంలో కాలుష్య నిర్మూలన, పుష్కరాల నిర్వహణకు అవసరమైన చర్యలపై డిప్యూటీ సీఎం ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రేపు(ఆదివారం) రాత్రి ఉపముఖ్యమంత్రి రాజమహేంద్రవరానికి చేరుకోనున్నారని, సోమవారం ఉదయం పుష్కర ఘాట్ నుంచి కోటిలింగాల రేవు వరకు బోటు ద్వారా వివిధ ఘాట్లను పరిశీలించనున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే నల్లా ఛానల్‌ను కాలుష్య రహితంగా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలను కూడా పరిశీలించను న్నారని చెప్పారు. అనంతరం రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో గోదావరి పుష్కరాల నిర్వహణపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

"రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం నాడు గోదావరి పరివాహక ప్రాంతంలో పర్యటిస్తారు. ఇక్కడ పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లు, అలాగే కాలుష్య రహితంగా నిర్వహించడం ఎలాగే అనే అంశాలను పరిశీలిస్తారు. రేపు రాత్రి పవన్ కల్యాణ్ రాజమహేంద్రవరానికి చేరుకుంటారు. సోమవారం ఉదయం పుష్కర ఘాట్ నుంచి కోటిలింగాల రేవు వరకు బోటు ద్వారా వివిధ ఘాట్లను పరిశీలిస్తారు. అనంతరం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యాలయంలో గోదావరి పుష్కరాల నిర్వహణపై సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహిస్తారు."

**10 కోట్ల మంది పుణ్యస్నానాలు**

గోదావరి పుష్కరాలు వచ్చే సంవత్సరం జూన్ 26వ తేదీ



నుంచి జులై 7వ తేదీ వరకు జరగనుండగా, వీటిలో కీలక రోజుల్లో (పీక్ డేస్) సగటున కోటి మంది చొప్పున పుష్కర స్నానాలు చేస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పుష్కరాలు మొదలయ్యే రోజు, చివరి రోజు, వారాంతాలైన శని, ఆదివారాలు, అమావాస్య రోజున సుమారు కోటి మంది చొప్పున భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. ఆరు జిల్లాల పరిధిలో మొత్తంగా ఏర్పాటుచేసే ఘాట్లలో సుమారు 8 నుంచి 10 కోట్ల మంది పుణ్యస్నానాలు చేస్తారని అధికారులు లెక్కలు వేశారు. 2015స సంవత్సరంలో జరిగిన పుష్కరాల్లో దాదాపు 4.86 కోట్ల మంది పుణ్యస్నానాలు చేశారు. అత్యధికంగా 2015వ సంవత్సరం జులై 18న 58.26 లక్షలు, 19వ తేదీన 56.23 లక్షల మంది భక్తులు వచ్చారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రత్యేక ఏర్పాట్ల కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**కుంభమేళాపై అధ్యయనం :**

గత సంవత్సరం ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు మహా కుంభమేళా జరిగింది. ఈ మేళాలో ఎటువంటి ఏర్పాట్లు చేశారో పరిశీలించాలని కొద్దిరోజుల క్రితం సీఎం చంద్రబాబు ఇక్కడి అధికారులను ఆదేశించారు. దీంతో మహాకుంభమేళాలో చేసిన ఏర్పాట్లపై అధికారులు కూడా అధ్యయనం చేశారు.

ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో మొత్తం 66.3 కోట్ల మంది భక్తులు వచ్చారు. కీలక రోజుల్లో సగటున 5 కోట్ల మంది చొప్పున కుంభమేళాకి వచ్చారు.

సుమారు 4 వేల హెక్టార్లలో తాత్కాలిక టౌన్‌షిప్‌లు రూపొందించారు.

1.5 లక్షల టెంట్లు, అంతే సంఖ్యలో మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేశారు.

నది మీదుగా భక్తులు నడిచి వెళ్లేందుకు 30 పాంటూన్ వంతెనలు నిర్మించారు.

కొత్తగా రెండు విమానాశ్రయ టెర్మినల్స్ కూడా అందుబాటులోకి తెచ్చారు. 14 వంతెనలను (ఫ్లైఓవర్లు) నిర్మించారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, 11 కొత్త ఆసుపత్రులను ఏర్పాటు చేశారు. ఈ మేళాకి 17 ప్రధాన రోడ్లను తీర్చిదిద్దారు.

మొత్తంగా సుమారు రూ.7,109 కోట్ల మేర నిధులు మహాకుంభమేళాకి వెచ్చించారు.

కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట, తాత్కాలిక టెంట్లలో జరిగిన అగ్నిప్రమాదాలు వంటివాటిపై కూడా అధికారులు అధ్యయనం చేశారు.

వీటన్నింటినీ దృష్టిలోపెట్టుకొని, గోదావరి పుష్కరాలకు ఎటువంటి ఏర్పాట్లు చేస్తే, భక్తులకు మెరుగైన సేవలు అందించవచ్చునేది అధికారులు పరిశీలిస్తున్నారు.

## వచ్చే 3 గంటల్లో బలమైన ఈదురుగాలులతో వర్షాలు

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గాని వాన బీభత్సం సృష్టించే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. వచ్చే మూడు గంటల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. అల్లూరి, అనకాపల్లి, కాకినాడ, విజయనగరం జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. వర్షం పడినప్పుడు చెట్లు, స్తంభాలు, హోర్డింగ్‌ల కింద నిలబడవద్దని సూచింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. మరోవైపు ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయి. రాష్ట్రమంతా భానుడి భగభగలకు మండిపోతుంటే మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఉదయం నుంచి తీవ్రమైన వడగాలులతో జనం అల్లాడిపోగా, సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. దాదాపు అరగంట పాటు ఎడతెరిపి లేకుండా ఈదురుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. పలు గ్రామాలలో ఈదురుగాలుకు భారీ చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కొన్నిచోట్ల ఇళ్లు దెబ్బతిన్నాయి. ముకుందరాజుపేటలో ఇంటిపైకప్పు రేకులు పడి ఇద్దరు మహిళలు గాయపడ్డారు. మామిడి, అరటి వంటి ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందంటూ రైతులు వాపోతున్నారు. అదేవిధంగా సత్యవరంలో కొబ్బరిచెట్టు కూలి ఇద్దరు తమలపాకు సేకరణ కూలీలు మృతి చెందారు.

**కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలి రోడ్డుకు అడ్డంగా**

శుక్రవారం అనంతపురం నగరంలో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి కొన్ని ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం దాదాపు గంట పాటు కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో మురుగు రోడ్డుపైకి చేరి వాహన రాకపోకలు స్తంభించాయి. విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో విద్యుత్ అధికారులు ఉదయాన్నే ఆయా ప్రాంతాలకు చేరుకొని మరమ్మతులు చేపట్టారు. నగరపాలక సంస్థ అధికారులు కూలిన చెట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. తీవ్ర ఎండలతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలకు రాత్రి కురిసిన వర్షం కాస్త ఉపశమనాన్ని కలిగించింది. అయితే ఎక్కడా ప్రాణ నష్టం జరగలేదు. కొన్ని ప్రాంతాల్లో చెట్లు కూలి రోడ్డుకు అడ్డంగా ఏర్పడ్డాయి. కడప జిల్లా పులివెందుల మండలంలో కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టం కలిగించింది. వందల ఎకరాల్లోని అరటి తోట నేలవాలింది. చేతికి వచ్చిన పంట రాకాసి గాలులకు నేలమట్టం కావడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షలు పెట్టుబడి పెట్టి నష్టపోయిన తమకు ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతులు కోరుతున్నారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన ఓ మోస్తరు వర్షం పడింది.

## ఆగస్టు 15లోపు రాష్ట్రవ్యాప్తంగా సంజీవని

-మొదటిపేజీ తరువాయి

రప్పారప్పా రంకెలు, జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలా? సీబీఎన్ దగ్గర తోక జాడిస్తే, ప్రజాహితం కోసం తోక కట్ చేస్తానని హెచ్చరించారు. గొడ్డలి పార్టీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, ప్రజాస్వామ్యంలో ఆ పార్టీకి చోటు లేదని సీఎం అన్నారు.

**కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా?**

"అభివృద్ధి సంక్షేమంతోపాటు ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ ఇవ్వాలి. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రోజుకొక నాటకమాడుతున్నారు. అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు. కోడి కత్తి, గులకరాయి నాటకాలు గుర్తున్నాయి కదా? దళిత యువకుడు సుబ్రమణ్యాన్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వారికి సన్మానాలా? కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు, తల్లి, చెల్లికి ఆస్తులివ్వకుండా వేధించారు. తల్లి, చెల్లికి న్యాయం చేయలేని వారు ప్రజలను ఏం చూస్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలు స్వేచ్ఛగా బతుకుతున్నారు. నేను ప్రజల సేవకుణ్ణి, పెత్తందారు కాదు. నిరంతరం పనిచేసి పేదల రుణం తీర్చుకుంటా. ప్రజల ఆస్తులు, ప్రాణాలకు రక్షణ కల్పించింది ఎన్డీయే కూటమి. 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ తెలుగుజాతి ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా ఎదుగుతుంది" అని సీఎం చంద్రబాబు అన్నారు. "ప్రజల సంక్షేమంతోపాటు ఆరోగ్యం కూడా చాలా ముఖ్యం. హోదా, కార్లు, డబ్బు ఎన్ని ఉన్నా, అన్నింటికి మించింది ఆరోగ్యం. సంజీవని పథకం కింద ఇంటినుంచే 74 రకాల వైద్య పరీక్షలు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి ఒక ఏఐ డాక్టర్ ఉంటారు. ఏదైనా జబ్బు చేస్తే, ఏఐ డాక్టర్‌ను సంప్రదించి ఇంటి నుంచే చికిత్స. ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే మా లక్ష్యం. ఎన్టీఆర్ ఆరోగ్య పథకం కింద రూ.25 లక్షల వరకు ఉచితవైద్యం. ప్రజల గురించి తప్ప, నాకు మరో ఆలోచన లేదు. ప్రకృతి బాగుంటేనే మనం బాగుంటాం, ప్రకృతిని కాపాడుకోవాలి. రాయలసీమలో ప్రతి జిల్లాకు సాగునీరు ఇచ్చాం. హంద్రీనీవా నీరును చిత్తూరు జిల్లా వరకు తీసుకెళ్లాం. శ్రీశైలం జలాశయం నీటిని వెంకన్న సన్నిధి వరకు తీసుకెళ్తాం. 32 ప్రాజెక్టులను ఏరోజు ప్రారంభిస్తామో ముందే తేదీలు చెప్పాం. ఈ ఏడాది ఎల్‌నినో వల్ల వర్షాలు తక్కువగా పడతాయంటున్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టుకుని జాగ్రత్తగా వినియోగించుకోవాలి. పుట్టపర్తికి జెట్ విమానాలు తయారయ్యే పరిశ్రమలు తీసుకొచ్చాం. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. రాయలసీమలో త్వరలోనే బంగారుగని ప్రారంభం కానుంది. దేశంలోనే అత్యధిక బంగారం ఉత్పత్తి కర్నూలులో జరగనుంది"

## ఏపీలో కొనసాగుతున్న ఎండ తీవ్రత

-మొదటిపేజీ తరువాయి

తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో 42-44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు.

**ఒక్కరోజే 21 మంది మృతి**

వడదెబ్బ ప్రభావంతో నిన్న(శుక్రవారం) ఒక్కరోజే రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 21 మంది మరణించారు. విజయవాడలోనే 10 మంది మృతి చెందారు. వడదెబ్బ వల్లే వీరిలో చాలామంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. వీరిలో రెండు మృతదేహాలు సాధారణ పౌరులవి కావడంతో వాటిని గుర్తించారు. మిగతా ఎనిమిది మంది గుర్తు తెలియని యాచకులని తెలిసింది. గత రెండు రోజుల నుంచి రాష్ట్రం అగ్ని గుండంలా మారింది. అయితే నిన్న(శుక్రవారం) మాత్రం కాసింత ఊరట కలిగించింది. ఒక్కసారిగా నాలుగు డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత తగ్గింది. అయినప్పటికీ ఉక్కపోతతో మాత్రం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులోనైతే దాదాపు 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఇక అనకాపల్లి జిల్లా దేవరాపల్లి, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడులో 44.7 డిగ్రీలుగా నమోదైంది. 15 జిల్లాల పరిధిలోని 67 మండలాల్లోని 42 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండల తీవ్రతను చూస్తే బుధవారం వరకు ఉండొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఈ సందర్భంగా వెల్లడించింది.

**వాతావరణంలో అనూహ్యమైన మార్పులు**

ప్రధానంగా అధిక ఉష్ణోగ్రతల కారణంగా వాతావరణంలో పలు మార్పులు వచ్చి అకాల వర్షాలు కురిస్తే దాని ప్రభావం కొద్ది సమయమే ఉంటుంది. మళ్లీ ఎండ తీవ్రత పెరిగినట్లయితే తేమగాలి వాతావరణంలో మిళితమై ఉక్కపోత ఎక్కువగా ఉంటుంది. అదే విధంగా ఎల్?నినో ప్రభావం మూలంగా ఈ సంవత్సరం వర్షాలు తక్కువగానే ఉండే పరిస్థితులుండటం గమనార్హం.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యన అత్యవసరమైతేనే గానీ బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. ఎండదెబ్బ తగిలినా నిస్సత్తువ అనిపించినా కొన్ని రోజుల తర్వాత దాని ప్రభావం శ్వాసకోశ, మూత్రపిండాల సమస్యతో బయటపడే అవకాశాలున్నాయని నిపుణులంటున్నారు. ప్రతి ఒక్కరు ఈ అధిక ఉష్ణోగ్రతల వేళ తగిన జాగ్రత్తలు పాటించాల్సి ఉందని సూచిస్తున్నారు.

## శాసనసభ విప్ పదవికి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రాజీనామా

**అమరావతి :** రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ శాసనసభ విప్ పదవికి శనివారం రాజీనామా చేశారు. సచివాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసి ఈమేరకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. తనపై వచ్చిన ఆరోపణలు, నెలకొన్న వివాదాలపై వివరణ ఇచ్చినట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం అందింది. అదేవిధంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సైతం పవన్ కల్యాణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన వ్యవహార శైలిపై పార్టీ అధినేత దృష్టికి వచ్చిన విషయాలపై ఎమ్మెల్యేను వివరణ కోరారు. అదేవిధంగా నియోజకవర్గానికి ఇచ్చిన రూ.147 కోట్ల పనులను సకాలంలో ఎందుకు పూర్తి చేయలేదని పవన్ కళ్యాణ్ ప్రశ్నించినట్లు సమాచారం.

## మున్సిపాలిటీల్లో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

-మొదటిపేజీ తరువాయి



ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి.లక్ష్మీశ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ బి. అనిల్ కుమార్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ జి.సమరం లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ.. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి వారంలో రోడ్లు, పబ్లిక్ ప్రదేశాల శుభ్రత చేపడతారన్నారు. రెండో వారంలో ప్రజల భాగస్వామ్యంతో కాలువల క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మూడో వారంలో ఇళ్ళు, కమర్షియల్ సంస్థల వద్ద చెత్త వర్గీకరణ (సెగ్రిగేషన్)పై అవగాహన కల్పిస్తారు. నాలుగో వారంలో పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రత కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఉండాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2024 అక్టోబర్ 2 న మచిలీపట్నంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ప్రతి మూడో శనివారం ఒక జిల్లాను సందర్శిస్తూ ముఖ్యమంత్రి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర ఉద్యమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విస్తతంగా అమలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను పరిశుభ్రతలో దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర సాధనలో స్వచ్ఛాంధ్ర కీలక పాత్ర పోషిస్తుందని మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ..విజయవాడలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నగర పరిశుభ్రత కేవలం పారిశుధ్య కార్మికుల బాధ్యత మాత్రమే కాదని, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపు నిచ్చారు. వ్యాపారులు, విద్యా సంస్థలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, యువతతో పాటు సమాజంలోని ప్రతి వర్గం పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

# పొందూరు లో ఈదురుగాలులు భీభత్సం





- నేలకొరిగిన చెట్లు ,విద్యుత్ స్తంభాలు
- విద్యుత్ తీగలు తెగిపడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం
- తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టింది విద్యుత్ ,పోలీస్ శాఖ సిబ్బంది

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలో శుక్రవారం నాడు ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. భానుడి భగభగతో అల్లాడుతున్న ప్రజలకు ఒక్కసారిగా వాతావరణం చల్లపడటంతో ఉపశమనం లభించింది. అంతలోనే ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవకముందే ఈదురుగాలులు విరుచుకుపడి విధ్వంసం సృష్టించాయి. దీంతో పలు చోట్ల ఎక్కడిక్కడే వృక్షాలు , విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. బలమైన గాలులు కారణంగా విద్యుత్ తీగలపై చెట్లు పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. రహదారులపై చెట్లు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో సమాచారం అందుకున్న ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు ,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించగా అధికారులు అప్రమత్తమయ్యారు. మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ , స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ తమ సిబ్బందితో జేసీబీ సహాయంతో రోడ్లపై ఉన్న చెట్లు తొలగించి ట్రాఫిక్స్ అంతరాయం లేకుండా చేశారు. వీటితోపాటు తెగిపడిన విద్యుత్ తీగలను తొలగించి కొత్త తీగలు వేసి విద్యుత్ సరఫరా యధావిధిగా సాగేలా చర్యలు చేపట్టారు.

**అంధకారంలో కేశవదాసుపురం :**

శుక్రవారం రాత్రి కురిసిన ఈదురుగాలులతో కూడిన అకాల వర్షాలకు కేశవదాసుపురం గ్రామం అంధకారంగా మారింది. విద్యుత్ స్తంభాలు ,విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వైర్లు,చెట్లు నేలకొరిగాయి. యుద్ధ ప్రాతిపదికన తెలుగుదేశం పార్టీ జిల్లా టి. ఎన్.టి.యు సి అధ్యక్షులు ,మాజీ సర్పంచ్ గాడు నారాయణ రావు ఉన్నది అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేశారు. ఏ.ఈ సుధీర్ వెంటనే స్పందించి మేలప్పిన చెట్లను , విద్యుత్ స్తంభాలను , విద్యుత్ పరికరాలను ట్రాన్స్ ఫార్మర్ ను వెంటనే పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టారు. వీటితో పాటు మండలం తండ్యాం గ్రామంలో కూడా పరిస్థితి అధ్వానంగా మారింది. స్థానిక మాజీ సర్పంచ్ కిలారి భాస్కర రావు అప్రతమై అధికారులతో సమస్యను పరిష్కరించారు. ఈదురుగాలకు మండలంలో పలు చోట్ల మామిడి ,బొప్పాయి ,అరటి పంటలు తీవ్రంగా నష్టపోయాయి. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు

# బాలల హక్కులను పరిరక్షిద్దాం

**ఎం.వి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**యువజన సంఘాలకు అవగాహన శిక్షణ కార్యక్రమం**




**హోళగుంద,మే 23, ప్రజా జ్యోతి న్యూస్ –** బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మరియు ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా హోళగుంద మండల కేంద్రంలో ఎం.వి.ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువజన సంఘాలకు శనివారం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. "బాలల హక్కులను పరిరక్షిద్దాం" అనే నినాదంతో జరిగిన ఈ మొదటి విడత శిక్షణకు మండలంలోని వివిధ గ్రామాల నుండి యువత, వాలంటీర్లు, సామాజిక కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.కార్యక్రమం ప్రారంభంలో పాల్గొన్న వారందరికీ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాలల హక్కుల ప్రాధాన్యత, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో సమాజ పాత్రపై విస్తృతంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.వి. ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా ప్రతి పిల్లవాడు బడిలో ఉండాలనే ఏకైక లక్ష్యంతో తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని గుర్తుచేశారు. నేటికీ కొన్ని ప్రాంతాల్లో బాల కార్మిక వ్యవస్థ కొనసాగుతుండటం ఆందోళనకరమని, క్షేత్రస్థాయిలో పని చేస్తున్న పిల్లలను గుర్తించి, వారిని వెంటనే పాఠశాలల్లో చేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. శిక్షణలో భాగంగా ఐక్యరాజ్యసమితి 1989లో ఆమోదించిన బాలల హక్కుల ఒప్పందాన్ని వివరించారు. ముఖ్యంగా పిల్లలకు ఉండాల్సిన నాలుగు ప్రధాన హక్కులపై అవగాహన కల్పించారు:జీవించే హక్కు,రక్షణ పొందే హక్కు,అభివృద్ధి చెందే హక్కు,సమాజంలో పాల్గొనే హక్కు ప్రతి గ్రామంలో యువజన సంఘాలను బలోపేతం చేసి, బాలల సమస్యల పరిష్కారానికి, వారి సామాజిక భద్రతకు యువత నడుం బిగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. తమ గ్రామాల్లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బడి బయట ఉన్న పిల్లలను తిరిగి పాఠశాల బాట పట్టించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని శిక్షణకు వచ్చిన యువతీ యువకులు ఘనంగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం, బాలల హక్కుల కోసం నిరంతరం శ్రమిస్తున్న స్టేట్ కోఆర్డినేటర్ భాస్కర్‌ను యువత, మహిళా ప్రతినిధులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఎక్కడైనా బాలల హక్కుల ఉల్లంఘన జరిగినా, బాల కార్మికులు దర్శనమిచ్చినా వెంటనే ఉచిత హెల్ప్‌లైన్ నంబర్ 1098 (చైల్డ్‌లైన్) కు సమాచారం అందించాలని నిర్వాహకులు కోరారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఎం.వి. ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ సేవ నాయక్, విలేజ్ ఆర్గనైజర్స్ విజయ్, భారతి, మల్లేశ్వరి, సేకన్న, మౌలాసాబ్ యువజన సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అవినీతిని ప్రశ్నిస్తే అక్రమ కేసులా..

ప్రజాస్వామ్యాన్ని అణచివేత దిశగా తీసుకెళ్తున్నారా..

బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలి వైఎస్సార్సీపీ ఐటీ విభాగం



**గుంతకల్లు మే 23 (ప్రజా జ్యోతి):** బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలని శనివారం పట్టణంలో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి పై నమోదు చేసిన తప్పుడు కేసులను తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు కు తీసుకువస్తున్న నాయకు లపై రాజకీయ కక్షసాధింపుతో కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. అవినీతిని బయటపెడితే కేసుల.. అక్రమాలను ప్రశ్నిస్తే బెదిరింపులు…ప్రజల తరఫున మాట్లాడితే అరెస్టుల బెంగ ఇలాంటి పరిస్థితులు రాష్ట్రం లో ప్రజాస్వామ్య విలువలు ఎంత దిగజారిపోయాయో చూపిస్తున్నాయని విమర్శిం చారు. బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి ఎప్పటికప్పుడు యువత, రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై గళమెత్తుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని… అదే భయంతో అధికార పార్టీ నాయకులు పోలీసు వ్యవస్థ ను వాడుకొని అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు."ప్రశ్నించే స్వరాన్ని కేసులతో అణచ లేరు. ప్రజల కోసం పోరాడే నాయకులను బెదిరింపులతో వెనక్కి తిప్పలేరు" అని స్పష్టం చేశారు. రాయలసీమకు జరుగుతున్న అన్యాయాలు, అభివృద్ధి లోపాలు, యువత కు ఉపాధి సమస్యలు, రైతుల ఇబ్బందులపై బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి నిరంతరం పోరాటం చేస్తున్నారని… అలాంటి నాయకుడిపై తప్పుడు కేసులు నమోదు చేయడం వెనుక రాజకీయ కక్ష తప్ప మరొకటి లేదన్నారు. సమావే శంలో పలువురు వైఎస్సార్సీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే ప్రతిపక్ష గొంతుక లను గౌరవించాలని, కేసులు పెట్టి భయపెట్టే రాజకీయాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతా రని హెచ్చరించారు. వెంటనే బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి పై నమోదు చేసిన తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ…ప్రజా సమస్యలపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమం లో వైఎస్సార్సీపీ ఐటీ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రెడ్డి రమేష్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు శివయ్య, హరీశ్ కుమార్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తరగని ఆస్తి విద్యా విజ్ఞానం మాత్రమే



**-- గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి**

**గుంతకల్లు మే 23 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు తరగని ఆస్తి విద్యా విజ్ఞానం మాత్రమే గుంతకల్లు మండలం టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. శనివారం అనంతపురంలో నిర్వహించిన వాల్మీకి ప్రతి భావంతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విజ్ఞానం మాత్రమే భవిష్యత్తుకు మార్గదర్శకమని, అదే జీవితాంతం నిలిచే తరగని ఆస్తి అని పేర్కొన్నారు. పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన వాల్మీకి విద్యార్థు లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పదవ తరగతి అనంతరం ఇంటర్మీడియట్‌లోని రెండు సంవత్సరాలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులని, ఆ దశలో కష్టపడి చదివి మంచి ఫలితా లు సాధిస్తే డిగ్రీ, బీటెక్ వంటి ఉన్నత విద్యలకు మార్గం సుగమమవుతుందని అన్నారు. ఉన్నత విద్యను పూర్తి చేసి మంచి స్థాయికి చేరుకోవడం ద్వారా తల్లిదండ్రుల కలలను సాకారం చేసిన వారవుతారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల నుంచి ఆశించేది మంచి భవిష్యత్తు, సుఖమైన జీవితం మాత్రమేనని, వారి ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు తమ జీవిత ప్రయాణాన్ని నిర్మించుకోవా లని సూచించారు. చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించినా, జన్మనిచ్చిన తల్లిదండ్రులను మరియు విద్యాబుద్ధులు నేర్పిన గురు వులను ఎప్పటికీ మరవకూ డదని కోరారు. ఇలాంటి ప్రతిభావంతుల సన్మాన కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సభ నిర్వాహకులను ఆయన అభినందించారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శిగా గుర్రంపాటి రమణారెడ్డి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (ప్రజా జ్యోతి)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శిగా బద్వేల్ పట్టణానికి చెందిన గుర్రంపాటి రమణారెడ్డి (ఎంఆర్ఎఫ్) నియమితులయ్యారు. వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ... వైఎస్సార్సీపీలో తాము చేసిన సేవలను గుర్తించి, ఈ పదవిని అప్పగించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ అవినాష్ రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి,బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్ రెడ్డికి వైయస్సార్సీపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానన్నారు.

## ఏజెన్సీలోఆణిముత్యాలు!..

**జాతీయకుస్తీపోటీల్లో రెజ్లర్లులకు అభినందన!..**

**చింతూరు ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి శుభమ్ నోక్వాల్**



**వి.ఆర్.పురం, మే(ప్రజాజ్యోతిప్రతినిధి)** ఏజెన్సీలో ఆణిముత్యాలు ఉన్నారని,జాతీయస్థాయి కుస్తీపోటీల్లో రెజ్లర్లుకు అభినందనలు తెలిపామని వరరామచంద్రపురం మండల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాల చింతూరు ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్, తెలియజేశారు.శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోముల గూడెంకి చెందిన మడకం సురేఖ,బంధం సరిత,సౌత్ ఇండియా జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొని సురేఖ,33 కేజీల విభాగంలో కాంస్యం పతకం సాధించగా!బంధం సరిత,36 కేజీల విభాగంలో రజత పతకాన్ని సాధించారని,హార్షం వ్యక్తం చేశారు.సురేఖ, సరిత, చింతూరు ఐ.టి.డి.ఎ,కి ఇంతటి పేరు ప్రతిష్టలు,ఇంతటి ప్రతిభ, కనబర్చినందుగాను, ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారి శుభమ్ నోక్వాల్,ఐ.టి.డి.ఎ, చింతూరు ప్రాంగణంలోవారిని అభినందించారు.వారికి ప్రత్యేక బహుమతి ప్రదానంచేశారు.ఈ నెల16,17,తేదీలలో కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో జరిగిన సౌత్ ఇండియా జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో అండర్ 15 విభాగంలో,కుస్తీ పోటీల్లో పాల్గొని రెండుపతకాలను సాధించారని సూచించారు. ఈఅభినందన కార్యక్రమంలో ఐ.టి.డి.ఏ,కార్యాలయంలో పీవో శుభమ్ నోక్వాల్, టిడబ్ల్యూ డి.డి రుక్మంగదయ్య,ఏ.పీ.ఓ రామతులసి,ఏ.టి.డబ్ల్యూ శంకరయ్య,పాఠశాల హెచ్.ఎం, పండా సునీత,వ్యాయామ ఉపాధ్యాయులు(కోచ్)పూరి శివ కుమార్,ఉపాధ్యాయులు సురేష్ దుమ్మిరి,తల్లిదండ్రులుతదితరులు పాల్గొన్నారు.

## బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం!..

**అతిక్రమిస్తే శిక్షార్హులు!..**

**ఎస్సై ఎస్.డి సాధిక్ !..**



**వి.ఆర్.పురం,మే(ప్రజాజ్యోతిప్రతినిధి)** బహిరంగ ప్రదేశాల్లో మధ్యపానం సేవించడం నిషేధం విధించడం జరిగిందని, వరరామచంద్రాపురం,ఎస్సై ఎస్.డి సాధిక్, వాచ్చరించారు. శనివారం, మీడియాకు ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు కొన్ని సూచనలు చేశారు. వరరామచంద్రాపురం, మండల పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్య పానం అనేది నిషేధించబడిందని, ప్రతీఒక్కరూ తూచా తప్పకుండా నిబంధనలకు లోబడి ఉండాలని,బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం చేస్తే పోలీస్ శాఖ తీసుకొనే చర్యలకు శిక్షా హర్హులని,పేర్కొన్నారు.మద్యం సేవించి ఇంటికి వెళ్లేక్రమంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని,కారణాన్ని వివరించారు. విలువైన జీవితం కోల్పో వాల్సివస్తుందని, చెప్పారు.ఎవరైనాబహిరంగ ప్రదేశాల్లో,పొలాల్లో, రోడ్డు పక్కన కాలేజీ గ్రౌండ్స్ లో,నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశాల్లో,మద్యం సేవించినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఫ్యామిలీకి తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదం

**అందజేసిన టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి,**

**మరియుమున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్ కృష్ణారెడ్డి**



గుంతకల్లు మే 23 (ప్రజా జ్యోతి): ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుత్తి మరియు పామిడి టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కి ఆలూరు లోని ఆయన స్వగృహం నందు తిరుమల వెంకటేశ్వర స్వామి తీర్థప్రసాదాలు అందజేసిన టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ డా.బి.ఎస్ కృష్ణారెడ్డి. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని, ఆయుఆరోగ్యాలతో గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపించా లని, ఈ సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కోరుకున్నట్లు బి.ఎస్. కృష్ణ రెడ్డి తెలిపారు.

# త్వరలోజరగబోయే తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడు!..

**విజయవంతం కోసం!.. సన్నాహక సమావేశం!..**

**తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి పాయం రామారావు!..**

**అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్!..**



**వి.ఆర్.పురం,మే(ప్రజాజ్యోతి ప్రతినిధి)**త్వరలోజరగబోయే తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మక మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు,మండల అధ్యక్ష కార్యదర్శిలు పాయం రామారావు, బొర్రా నరేష్ కుమార్,ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించామని వివరించారు. సందర్భంగా తెలుగుదేశంపార్టీ, సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,బీరక సూర్య ప్రకాష్ రావు,సీనియర్ నాయకులు ఆచంట శ్రీనివాసరావు,మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, మాట్లాడుతూ,శనివారం పోలవరం జిల్లా, రంప చోడవరం నియోజకవర్గం, చింతూరు,డివిజన్ వరరామ చంద్రాపురం, ఏ.ఎస్.డి.ఎస్,సంస్థ ప్రాంగణంలో,మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు భారీ సన్నాహక సమావేశం నిర్వహించామని,త్వరలో జరగ బోయే తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక" మహానాడు" కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగాఈసమావేశం జరిగిందని సూచించారు. కార్యక్రమంలో మండలపరిధిలోని తెలుగు తమ్ముళ్లుతెలుగు దేశం పార్టీ కార్యకర్తలు,అనుబంధ సంఘాల ప్రతిని ధులు భారీసంఖ్యలో పాల్గొన్నారని,మహానాడు విజయ వంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారని పేర్కొన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవ వేదికైన మహానాడుకు వి.ఆర్.పురం మండలంనుంచి ప్రతి గ్రామం నలుమూలల నుండి కార్య కర్తలు, ప్రజలుభారీగా తరలిరావాలని,వారు పిలుపు నిచ్చారు. పోలవరం ముంపు ప్రాంతాల ప్రజలసమస్యల పరిష్కా రంకోసం,ముఖ్యంగా వి.ఆర్.పురం మండల నిర్వాసితులకు అందాల్సిన పూర్తిస్థాయి ఆర్"అండ్"ఆర్ ప్యాకేజీల సాధన కోసం తెలుగుదేశంపార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి,గిరిజనుల హక్కుల రక్షణకోసం మహానాడు వేదికగా పార్టీ తీసుకోబోయే నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. మహానాడు సభకు వి.ఆర్.పురం మండలం నుండి జనసమీకరణ భారీఎత్తునచేపట్టాలని,ఇందుకోసం గ్రామస్థాయిలోనే ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంచేయాలని సూచించారు.రవాణా సౌకర్యాలు పర్యవేక్షించాలని నాయకులు నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధగ్రామాల ముఖ్యనాయకులు, సర్పంచ్‌లు, జడ్పీ.టి.సి, ఎం.పీ.టీ.సీ.లు,తెలుగు యువత, తెలుగు మహిళా విభాగం ప్రతినిధులు మరియు పార్టీఅ భిమానులు పెద్దసంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి తీర్మానించారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సాధించడమే ప్రభుత్వ ధ్యేయం





- ఆ దిశగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమానికి శ్రీకారం
- పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే దిశగా చర్యలు
- పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత
- రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు

**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:** స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర సాధించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ న్యూ ఆర్. ఆర్ పేట 57 వ డివిజన్ లో నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతీ రోజూ ఆయన కాలనీల్లో పారిశుద్ధ్యం తీరును పరిశీలించి , ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటారు. ప్రజా సమస్యలను స్ధానిక ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి ,ప్రజలతో మాట్లాడారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం రాష్ట్రాన్ని పరిశుభ్రంగా , ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే కార్యక్రమం అని రమణారావు పేర్కొన్నారు. ప్రజల సహకారం లేకుండా పరిశుభ్రత సాధ్యం కాదని,చెత్తను ఎక్కడిపడితే అక్కడ వేయకుండా ప్రతీ ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. తడి చెత్తను ,పొడి చెత్తను వేర్వేరు గా నిల్వ చేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవచ్చునని తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన యువనేత చిరంజీవి నాగ్





**ఆమదాలవలస,ప్రజాజ్యోతి న్యూస్ :** ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పరామర్శించారు. సరుబుజ్జిలి మండలం రాయివలస గ్రామంలో మాజీ సర్పంచ్ రమణ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. బూర్జ మేజర్ పంచాయతీ పరిధిలోని బంక రియ్యి బాబు ఎక్స్ ఆర్మీ ఇటీవల మృతి చెందారు. బూర్జ పంచాయతీ పరిధిలోని కురుంపేట గ్రామంలో బొడ్డు సంగమేశ్వర రావు కుమార్తె ఇటీవల మృతి చెందారు. అయ్యవారిపేట గ్రామంలో కల్లేపల్లి రాజారావు కుమారుడు పాపారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అదే విధంగా పొందూరు మండలం లోలుగు గ్రామంలో మాజీ జెడ్పీటీసీ శ్రీరాముల నాయుడు సోదరుడు రాజశేఖర్ కుమారుడు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న తమ్మినేని చిరంజీవి నాగ్ ఆయా కుటుంబాలను పరామర్శించి , మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆ కుటుంబాలను వాదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వార్డుల విభజనలో జరిగిన అన్యాయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన కాంగ్రెస్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (ప్రజా జ్యోతి)** ఒకే కాలనీ ని రెండు మూడు వార్డులలో కలపడం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతారని కాంగ్రెస్ పార్టీ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు పగడాల నరసింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజల అభిప్రాయం తీసుకోకుండా రహస్యంగా ప్రక్రియ పూర్తి చేయడం ప్రజా స్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అధికార పార్టీకి రాజకీయ లాభం చేకూరేలా వార్డుల సరిహద్దులు మార్చినట్లు ప్రజల్లో తీవ్రంగా అనుమానాలున్నాయన్నారు. అన్ని రాజకీయ పార్టీలను ప్రజాసంఘాలను కాలనీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అందరికీ ఆమోదయోగ్యంగా పారదర్శకంగా పునర్విభజన చేపట్టాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నాలు నిరసనలు నిర్వహించాల్సి వస్తుందన్నారు.కావున ఈ విభజనను పున పరిశీలించి ప్రజాభిప్రాయాలను, అన్ని రాజకీయ పార్టీ నాయకుల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించేంతవరకు ఈ ప్రక్రియను ఆపాలని మేము కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించండి

**డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 23 (ప్రజాజ్యోతి)** బద్వేల్ మండలం అనంతరాజు పురం విలేజి హెల్త్ క్లినిక్ పరిధిలోని అంబేద్కర్ నగర్ నందు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వరకు క్షయ వ్యాధి, పోలియో ధనుర్వాతం, డిఫ్తీరియా కక్కాయి దగ్గు నిమోనియమొ" వ్యాదులు రాకుండా సరైన సమయంలో టీకాలు ఇప్పించవలసినదిగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమైనది అదేవిధంగా 14 నుంచి 15 సంవత్సరాలు బాలికలకు గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ రాకుండా హెచ్ పి వాక్సిన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము సంయుక్తముగా ఉచితముగా అందించడము జరుగును కావున 14 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు బాలికలకు ఈ సదా అవకాశమును సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారి పల్లె లో వినియోగించవలసినదిగా అవగాహన కల్పించారు అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతను వ్యక్తిగత పరిశుభ్రత మరియు నీటి ద్వారా వచ్చు అంటువ్యాధుల పైన సీజన్ లోవచ్చు అంటువ్యాధుల పైన ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నాగలక్ష్మమ్మ లక్ష్మీనారాయణమ్మ ఆశా కార్యకర్తలు కృష్ణవేణి మరియు అంగన్వాడీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పారాక్వాటు డైక్లోరైడ్ 24% ఎస్ఎల్ కలుపు మందు అమ్మకాలపై తాత్కాలిక నిషేధం.

**మండల వ్యవసాయ అధికారి కె.సింహాచలం**



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం పాతపట్నం మండలంలోనీ 3పురుగు మందుల షాపులను తనిఖీ చేసి99.5 లీటర్ల పెరాక్వాటు డైక్లోరైడ్ 24% ఎస్ఎల్ కలుపుముందు అమ్మకాలపై తాత్కాలిక నిషేధం ఇవ్వడం జరిగినది. ఎవరైనా డీలర్లు విషయాన్ని అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో గల రైతు సోదరులందరూ ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# ఏరువాడ గ్రామంలో ఘనంగా జనభాగీదారీ అభియాన్ కార్యక్రమం.



**చింతూరు మే 23 అప్రజాజ్యోతి** చదలవాడ పంచాయితీ పరిధిలోని ఏరువాడ గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు "జనభాగీదారీ అభియాన్ -- సబ్సె దూర్ సబ్సె హావలే" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపా యాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పంచా యితీ కార్యదర్శి సౌజన్య తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహద పడతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్య్ర కమంలో భాగంగా ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహించి గ్రామస్తుల ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన వారికి వైద్య సలహాలు అందించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాధా, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తులసిపాక జనసైన్యం నాయకులు రవి, రాజా గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కన్నుమూత

**ఇంగళదహాళ్ గ్రామంలో విషాదం**



**హోళగుంద, మే 23,ప్రజా జ్యోతి న్యూస్ -** తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం క్రియాశీలకంగా ఉంటూ, ప్రజా సేవకు అంకితమైన సీనియర్ నాయకులు ఇంగ ళదహాళ్ చంద్రన్న శనివారం నాడు కన్ను మూశారు. ఆయన మరణవార్త తెలియగానే ఇంగళదహాళ్ గ్రామంతో పాటు మండల వ్యా ప్తంగా విషాద ఛాయలు అలము కున్నాయి. చంద్రన్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. పదవుల కన్నా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఆయన సాగించిన రాజకీయ ప్రస్థానం ఎందరికో ఆదర్శమని టిడిపి నాయకులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ 1995 లో ఎంపీటీసీగా ఎన్నికై తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లో తన సేవా గుణాన్ని చాటుకున్నారనీ, 2005 లో పార్టీ ఆయనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండల కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టి, పార్టీ శ్రేణులను సమర్థవంతంగా నడిపించారన్నారు.2013 లో ఇంగళదహాళ్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై, గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేశారన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండేవారని తెలిపారు.చంద్రన్న గారికి భార్య శివమ్మ, కుమారుడు సుధాకర్ ఉన్నారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా క్రమశిక్షణ గల కార్యకర్తగా, నాయకుడిగా చంద్రన్న అందించిన సేవలు మరువలేనివని,ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి, ఇంగళదహాళ్ గ్రామానికి తీరని లోటని అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు ప్రార్థించారు.

# పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడంలో వంట సిబ్బంది పాత్ర కీలకం





**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్** మే 23 కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం -- రెండవ బ్యాచ్ కింద వంటవారు, సహాయకులు మరియు కిచెన్ మేనేజర్లకు "స్మార్ట్ కిచెన్ మేనేజ్మెంట్" పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమం 21.05.2026 నుండి 23.05.2026 వరకు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని డా. యస్. ప్రశాంతి నిర్వహించగా, వైఎస్సార్ కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మొత్తం 30 మంది పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం మొదటి రోజు వ్యక్తిగత పరిశుభ్రత, వంటగది పరిశుభ్రత, వంటకు ముందు ముడి పదార్థాల శుభ్రపరిచే విధానాలు మరియు పోషక విలువలు కోల్పోకుండా కూరగాయలను కట్ చేసే శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ముడి పదార్థాల శుభ్రపరిచే విధానం మరియు కూరగాయల కటింగ్ పై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. రెండవ రోజు వెజిటేబుల్ కర్రీ, బెల్లం పొంగలి మరియు వేరుశెనగ పచ్చడి తయారీపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. అదనంగా వంటగదుల్లో నిల్వ విధానాలు, పురుగుల నివారణ చర్యలు, నాణ్యమైన ధాన్యాలు, పప్పులు, కూరగాయలు మరియు పండ్ల కొనుగోలు విధానాలు, పాఠశాల విద్యార్థులకు సమతుల ఆహారం మరియు మధ్యాహ్న భోజన మెనూ ప్రణాళికపై సాంకేతిక తరగతులు నిర్వహించారు. మూడవ రోజు వెజిటేబుల్ సాంబార్, ఎగ్ కర్రీ మరియు కందిపప్పు చారు తయారీపై శిక్షణ అందించారు. అనంతరం చింతకొమ్మదిన్నె స్మార్ట్ కిచెన్ ను సందర్శించి, అక్కడ అమలవుతున్న స్మార్ట్ కిచెన్ నిర్వహణ, పరిశుభ్రత మరియు శాస్త్రీయ వంట విధానాలను పరిశీలించారు. శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని ఈరోజు కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. వి. శిల్పకళ మాట్లాడుతూ, పిల్లలకు నాణ్యమైన మరియు పోషకాహారంతో కూడిన భోజనం అందించడంలో వంట సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతిరోజూ అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా డా. యస్. ప్రశాంతి మాట్లాడుతూ, శిక్షణ ద్వారా వంట సిబ్బందిలో పరిశుభ్రత, పోషకాహారం మరియు సమర్థవంతమైన వంట నిర్వహణపై అవగాహన పెరిగిందని తెలిపారు. శిక్షణ అనంతరం కూడా వంటగదిలో పరిశుభ్రతా నియమాలు మరియు భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుమారి యం. జంభావి, నాబార్డ్ ప్రాజెక్ట్, కేవికే శాస్త్రవేత్తలు డా. టి. మహేష్ బాబు, డా. కె. సాయి మహేశ్వరి, డా. యస్. మానస, డా. ఐ. సురేష్ కుమార్ రెడ్డి, డీఆర్డీఏ అధికారులు మరియు సుమారు 30 మంది వంటవారు, సహాయకులు, కిచెన్ మేనేజర్లు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞకు పట్టుగొమ్మలు ప్రభుత్వ పాఠశాలలు

## - యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ

## - పదిలో ప్రతిభావంతులకు యుటిఎఫ్ అభినందన





**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ మే 23 (ప్రజా జ్యోతి)** బహుముఖ ప్రజ్ఞకు పట్టుగొమ్మలు ప్రభుత్వ పాఠశాలలేనని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు పేర్కొన్నారు. శనివారం ఉదయం రాజంపేట పట్టణ పరిధిలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో యుటిఎఫ్ రాజంపేట మండల అధ్యక్షులు జి.నాగేంద్ర అధ్యక్షతన ఇటీవల పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బి.లక్ష్మీరాజా, మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు లు మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతి పరీక్షా ఫలితాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి నూతన ఒరవడిని సృష్టించారని పేర్కొన్నారు. సరైన అవకాశాలు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో సైతం అద్భుతాలు సృష్టించగలరన్నారు. పదవ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి విద్యాశాఖ రూపొందించిన ప్రణాళికలతో పాటు, ఉపాధ్యాయుల ప్రత్యేక కృషి ప్రశంసనీయమైనదన్నారు. విద్యార్థులు ఇదే పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా చదివితే భవిష్యత్తులో జీవిత లక్ష్యాన్ని సులభంగా చేరుకుంటారన్నారు. కార్పొరేట్ మాయాజాలంలో పడి ప్రభుత్వ పాఠశాలల పట్ల కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నచూపు చూస్తున్నారని, ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఫలితాలు వారికి కనువిప్పు కావాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రచార ఆర్భాటంతో విద్యార్థులను ఆకర్షిస్తూ, ఫీజు పేరుతో లక్షలాది రూపాయలను దోచుకుంటున్నారన్నారు. సాధించిన ర్యాంకులు, పాసైన వారి వివరాలను మాత్రమే ప్రచారం చేసుకుంటారే తప్ప, ఫెయిల్ అయిన విద్యార్థులు వివరాలను ప్రకటించే ధైర్యం కార్పొరేట్ విద్యాసంస్థలకు లేదని వారు పేర్కొన్నారు. రాజంపేట డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎల్.నాగయ్య, రాజంపేట మండల విద్యాశాఖ అధికారి డి.సుబ్బరాయుడు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు సాధించిన పరీక్షా ఫలితాలు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకాన్ని పెంచేవిగా ఉన్నాయన్నారు. బోధనలో నైపుణ్యం, వృత్తిలో అనుభవం, తగిన విద్యార్హతలు కలిగిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులే చక్కగా బోధించగలరనే విశ్వాసం ఈ ఫలితాల ద్వారా మరోసారి రుజువైందని వారు పేర్కొన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే అద్భుత అవకాశాలు వారి సొంతమని వారు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యా సామాగ్రి, నాణ్యమైన భోజనం తోపాటు, సమరూప దుస్తులు అందజేస్తున్నారని, భవిష్యత్తులో కృత్రిమ మేధో ఆధారిత విద్య అందుబాటులోకి వస్తున్నదన్నారు. ప్రజలు కార్పొరేట్ మోజులో పడి లక్షలాది రూపాయలు నష్టపోకుండా, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ విద్యా రంగం కోసం నిరంతరం పాటుపడుతున్న యుటిఎఫ్ కృషి శ్లాఘనీయమని ఈ సందర్భంగా వారు కొనియాడారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.హరి ప్రసాద్, జిల్లా కార్యదర్శులు పి.వెంకటసుబ్బయ్య, సి.వి.రమణమూర్తి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.చెంగల్ రాజు మాట్లాడుతూ యుటిఎఫ్ కేవలం ఉపాధ్యాయుల సమస్యలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడుతుందని తెలిపారు. అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రతి ఏడాది మోడల్ పేపర్స్ ను రూపొందించి, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను పొందడానికి దోహదపడుతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం సైతం చిత్తశుద్ధితో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.పరిమళ, ఎస్.సుహాసిని, శివరామ్ ప్రసాద్, కె.వెంకటసుబ్బయ్య, రాజంపేట మండల ప్రధాన కార్యదర్శి కె.శివయ్య, ట్రెజరర్ కె.శివకుమార్, సహాధ్యక్షులు ఎస్.వినోద్ కుమార్, గౌరవాధ్యక్షులు పి.సాంబశివరావు, నాయకులు యు.వెంకటసుబ్బయ్య, పి.రవిచంద్ర ప్రసాద్, ఎం.రమణయ్య, కృపానందం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి సి క్యాడెట్లకు రోడ్డు భద్రత మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**కాకినాడ జిల్లా మే 23 (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జేఎన్టీయూకే అల్యూమినియం స్టేడియం నందు ఎన్ సి సి క్యాడెట్లకు మరియు విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్,రోడ్డు భద్రత మరియు సైబర్ నేరాలపై డిజిటల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాద బాధితులకు అంది స్తున్న నగదు రహిత (ఉచిత) వైద్య చికిత్స విధానం గురించి వివరించారు.ప్రమాదం జరిగిన తేదీ నుండి ఏడు రోజుల్లోగా రూ.1,50,000 వరకు ఉచిత చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.అలాగే ట్రిపుల్ రైడింగ్,బైక్ స్టంట్స్,మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.జీబ్రా లైన్లు లేని చోట రోడ్డు దాటే విధానం,ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రాముఖ్యత,ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించరాదని వివరించారు.మహిళల భద్రత,ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.సైబర్ నేరాలపై భాగంగా ఆన్లైన్ మోసాలు,ఫేక్ లోన్ యాప్స్ మోసాలు,ఆన్లైన్ ఉద్యోగ మోసాలు,డిజిటల్ అరెస్ట్ మోసాలు వంటి వాటిపై విద్యార్థులకు వివరించారు.అత్యవసర నంబర్లు 112, 1930, 1972 వినియోగం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, ఎన్ సి సి గ్రూప్ కెప్టెన్ పి ప్రవీణ్ బాబు,ఎస్సై సత్యనారాయణ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.






# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పద్మారావుకు మంత్రి రామానాయుడు పరామర్శ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి. కొట్టి రామం. మే 23.** గత వారం మాతృ వియోగం పొందిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు యర్రంశెట్టి పద్మారావును రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం పరామర్శించారు.యర్రంశెట్టి పద్మారావు మాతృ మూర్తి అయిన పుణ్యవతి చిత్రపటం వద్ద పువ్వులను ఉంచి నివాళులు అర్పించారు. పుణ్యవతి కుటుంబ సభ్యులను పుణ్యవతి అల్లుడు జనసేన నాయకులు ఇనుకొండ రంగారావు ను పరామర్శించి సంతాపం తెలిపారు. టీడీపీ నియోజకవర్గం నాయకులు గండేటి వెంకటేశ్వర రావు పెచ్చెట్టి బాబు గుడాల ప్రసాద్ పాముల రజని కుమార్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు. యర్రంశెట్టి పద్మారావును పరామర్శించిన వారిలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు అల్లూరి పద్మవర్మ పాలకొల్లు పట్టణ బీజేపీ అధ్యక్షులు కొల్లికొండ ప్రసాద్ రైల్వే డి అర్ యు సి సి సభ్యులు జక్కంపూడి కుమార్ బీజేపీ నియోజకవర్గం నాయకులు ఉన్నమట్ల కపర్ది తదితరులు ఉన్నారు.

# జాంబవంతుని దేవాలయంలో వైభవంగా శనివారం పూజలు.......




**చాగలమర్రి , మే 23( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో పాత బస్టాండ్ సమీపంలో జాంబవంతుని దేవాలయంలో శనివారం పూజారి శ్రీనివాస శర్మ ఆధ్వర్యములో స్వామి వారికి విశేష పూజలు జరిపారు.ఈ కార్యక్రమంలో భాగంగ మహిళలందరూ హనుమాన్ చాలీసా పటించారు.సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి జాంబవంతునికి వస్త్రాలు సమర్పించి ప్రసాదాలు పంచి పెట్టారు.మండల కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి మాట్లాడుతూ జాంబవంతుని దేవాలయంలో ప్రతి మంగళవారం సాయంత్రం 7 గంటల నుంచి 7:30 నిమిషాలకు భజన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడ్డు వేణుగోపాల్ రెడ్డి , సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ యల్లంపల్లె లక్ష్మీదేవి , కాశినాథ్ , సుప్రజ , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.

# పీస్ కమిటీ సమావేశం

"బక్రీద్ పండుగ సందర్భంగా



**కడప ప్రజాజ్యోతి మే 23** బక్రీద్ పండుగ సందర్భంగా కడప నగర పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మరియు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ పాల్గొన్నారు. పండుగను శాంతి భద్రతల మధ్య సామరస్య వాతావరణంలో నిర్వహించుకోవాలని వారు సూచించారు. ఎలాంటి అల్లర్లు, అవాంఛనీయ ఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో చింతకొమ్మదిన్నె మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ బాలాజీ ట్రస్ట్ పౌండర్ ఏటూరు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. అలాగే కడప నగరానికి చెందిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పోలీసు అధికారులు హాజరై శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

# అకాల గాలి వానకు దెబ్బతిన్న అరటి తోటను పరిశీలించిన ధర్మతేజ..



**కంబదూరు మే 23: (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని అండేపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులుకు చెందిన అరటి తోట మొన్న కురిసిన అకాల వర్షం గాలి కారణంగా 5ఎకరాల్లో ఉన్న యాలక్కి అరటి తోట మొత్తం విరిగి కిందపడిపోయి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది..ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, సూచనలతో శనివారం స్థానిక టీడీపీ మండల నాయకులతో కలసి టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ తోటను పరిశీలించి అక్కడే ఉద్యానశాఖ అధికారులతో మాట్లాడి నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నుంచి ఆదుకునేలా జరిగిన నష్టాన్ని అంచనా వేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందేలా చూడాలని తెలిపారు.

# ఆముదాలవలస లో పారిశుద్ధ్య అభివృద్ధికి మరో కీలక అడుగు





- రూ.కోటి 62 లక్షలతో కంపోస్టింగ్ యూనిట్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్
- పట్టణ పరిశుభ్రత , పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత
- చెత్త ,వ్యర్థాలను సేంద్రీయ ఎరువుగా మార్చేందుకు కంపోస్ట్ యూనిట్ లు ఉపయోగపడతాయి
- ఆధునిక విధానాలను ప్రవేశపెట్టి పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యం

**: ఎమ్మెల్యే రవికుమార్ ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆముదాలవలస నియోజకవర్గంలో పారిశుధ్య అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది.ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని జగ్గు శాస్త్రుల పేట డంపింగ్ యార్డ్‌లో కోటి 62 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ బోయే ఆధునిక కంపోస్టింగ్ యూనిట్‌కు ఆముదా లవలస శాసనసభ్యులు , రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే కూన రవికుమార్ పట్టణ పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.మున్సిపాలిటీలో రోజూ ఉత్పత్తి అవుతున్న చెత్తను శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించి, వ్యర్థాలను ఉపయోగకరమైన సేంద్రియ ఎరువు లుగా మార్చేందుకు ఈ కంపోస్టింగ్ యూనిట్ ఉపయో గపడుతుందని తెలిపారు. ప్రస్తుతం డంపింగ్ యార్డ్‌ల నిర్వ హణలో ఎదురవుతున్న సమ స్యలను తగ్గిస్తూ, చెత్త నిర్వహణలో ఆధునిక విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా ప్రజలకు పరిశు భ్రమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ యూనిట్ పూర్తయిన తర్వాత మున్సిపాలిటీ పరిధిలో చెత్త నిల్వలు తగ్గి, దుర్వాసన కాలుష్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభి స్తుందని చెప్పారు.పర్యావరణహిత కార్యక్రమాలను ప్రోత్స హిస్తూ, పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, పరిశు భ్రత దృష్ట్యా ఇలాంటి ప్రాజెక్టులు ఎంతో ఉపయోగకరమని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాడు నేడు బాధిత కుటుంబాలకు అండగా అంకేం సురేష్











**జి.కొండూరు :( మే 23,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన రైతు కుటుంబం నుంచి వచ్చిన అంకేం మాధవరావు కుమారుడిగా.... రైతు బిడ్డగా, తెలుగుదేశం పార్టీ యువనేతగా, తన స్వశక్తితో తన సొంత డబ్బులతో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ,ఆనాడు మండల ప్రజల్లో గుర్తింపు వస్తుంటే....ఇదే మండలంలో కొందరు తన సొంత పార్టీ నాయకులే హేళన చేసి మాట్లాడారు.ఆయన పట్టు వదలని విక్రమార్కుడిలా అంకేం సురేష్ ఎక్కడ నిరుత్సాహపడకుండా అందరూ నావాళ్లే అంటూ....నిగ్రహ శక్తితో ఆనాడు అంకేం సురేష్ పార్టీలో కొనసాగారు.మండలంలో ఏ పేదవారికి...ఏ ఆపద వచ్చిన నేను ఉన్న అంటూ తన వంతు సహాయం చేస్తూ,మండల ప్రజల అన్ని వర్గాలలో అంకేం సురేష్ మంచి గుర్తింపు పొందారని చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా....పార్టీ కోసం,పార్టీ పెరుగుదల కోసం అంకేం సురేష్ ఇప్పుడు వరకు ఎంతో డబ్బును ఖర్చు చేశారని చెప్పడంలో అతియోశక్తి కాదు. కొందరు నాయకులు పార్టీ మీద ఆధారపడి బ్రతుకుతుంటే.... మరికొందరు పార్టీ కోసం...పార్టీ పెరుగుదల కోసం అంకేం సురేష్ లాగా బ్రతుకుతున్నారని చెప్పవచ్చు.అంకేం సురేష్ గురించి ఒకనాడు హేళన చేసిన నాయకులే ఈనాడు పార్టీలో అంకేం సురేష్,అతని సతీమణి ఇందిరా ప్రియదర్శిని కి వచ్చిన గుర్తింపు చూసి శాలువాలు కప్పి సత్కరిస్తున్నారని,అనడంలో ఏమాత్రం సందేహం లేదు."నవ్వే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న "అన్నట్టు నేడు మైలవరం నియోజకవర్గ రైతు సంఘ ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్ ఆపదలో ఉన్నవారికి సాయం చేయాలనే తలంపుతో,ఆనాడు...ఈనాడు పార్టీ కోసం,పార్టీ పెరుగుదల కోసం సహకారాలు చేస్తూనే ఉన్నారు. జి.కొండూరు బీసీ కాలనీకి చెందిన హస్తం మహేష్ తండ్రి,హస్తం యాగయ్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 10 వేల రూపాయలు ఆర్థిక చేయూత అందించారు. అలాగే ఇటీవలే రోడ్డు ప్రమాదం లో మరణించిన మద్యల యేసు పాదం కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం,మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారంలో భాగంగా బాధితులకు ఆర్థిక చేయూతను అందించారు.అలాగే అనంతరం గ్రామానికి చెందిన మద్యల రేఖ కుమార్తె రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైద్య పరీక్షల నిమిత్తం 5 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి) యూనిట్ ఇన్చార్జ్ బెజవాడ గణపతి,పి. వెంకటేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ యువత,తదితరులు పాల్గొన్నారు.

# చింతూరులో ఘనంగా చలివేంద్రం ప్రారంభం సేవా రంగంలో టీడీపీ ముందంజ




**చింతూరు మే 23 ప్రజాజ్యోతి** పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు, ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన యం ఎల్ ఏ మిర్యాల శిరీష దేవి ఆదేశాలతో చింతూరు మండల తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఆధ్వర్యంలో చింతూరు మండల టీడీపీ అధ్యక్షులు మహ్మద్ జమాల్ ఖాన్ సమక్షంలో, మండల పార్టీ కార్యకర్తలు స్థానికంగా శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ద్వారా బాటసారులకు, ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు చల్లని త్రాగునీరు అందిస్తూ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ప్రారంభించిన మహ్మద్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ, తీవ్రమైన ఎండల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రజలకు అవసరమైన సాయం అందిస్తూ అండగా నిలబడటం ప్రతి నాయకుడి, కార్యకర్త బాధ్యతఅని,ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలంతా తమ ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . ఎండల్లో తిరిగేటప్పుడు తగినంత నీరు త్రాగుతూ బాడీని హైడ్రేట్‌గా ఉంచుకోవాలని కోరారు . అనంతరం పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచే పార్టీ. కేవలం రాజకీయం కోసమే కాకుండా, ప్రజలకు ఏ కష్టం వచ్చినా స్పందించడంలో మా పార్టీ ఎప్పుడూ ముందుంటుందని. ఇలాంటి సేవా కార్యక్రమాలను రాబోయే రోజుల్లో కూడా నిరంతరం కొనసాగిస్తామ ని స్పష్టం చేశారు. ఈ తీవ్రమైన ఎండల తరుణంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానిక ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రకృతి విలయ తాండవానికి అతలాకుతలం అయిన రణస్థలం

- ఈదురుగాలకు నేలకొరిగిన వృక్షాలు , విద్యుత్ తీగలు ,పంట పొలాలు
- విద్యుత్ సరఫరాకు ఏర్పడిన అంతరాయం
- ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు చేపట్టిన పిన్నింటి భానోజీ నాయుడు
- చెట్ల కొమ్మలను తొలగించి ,విద్యుత్ మరమ్మతులు చేయించిన భానోజీ



**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :** రణస్థలం మండలం లో పలు గ్రామాలు శుక్రవారం నాడు ఈదురుగాలులతో కూడిన వర్షానికి అంతలాకుతలం అయ్యాయి. రణస్థలం పంచాయతీ పరిధిలో అనేక ప్రాంతాల్లో విద్యుత్ తీగలు తెగిపోవడం ,చెట్ల కొమ్మలు విరిగిపడటం , రైతుల పంటలు నెలకొరగడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడ్డారు. ఈ పరిస్థితిని గమనించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ,మాజీ సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. అధికారులకు సమాచారం అందించి చెట్ల కొమ్మలను తొలగించి ,విద్యుత్ తీగల మరమ్మత్తులు దగ్గరుండి చేయించారు. విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని విద్యుత్ సమస్యను పరిష్కరించారు. సమయానికి వెంటనే స్పందించిన భానోజీ నాయుడికి ,మండల విద్యుత్ శాఖ ఏ.ఈ , లైన్ మాన్ ,వార్డు మెంబర్ లక్ష్మీ నాయుడు కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.


# అనారోగ్యంతో ఉన్న పాలిక చినబాబుకు ముదునూరి రూ.5 వేలు ఆర్థిక సాయం




**కాకినాడ జిల్లా మే 23 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో పాలిక చినబాబు ఇటీవల కాలు,చేతి నొప్పులతో బాధపడుతున్నారని తెలిసి వైఎస్సార్ సిపి నాయకుడు,నరసాపురం పార్లమెంటు పరిశీలకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణంరాజు పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.కుటుంబానికి ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జువ్వల దొరబాబు,కోన బాబ్జి,తూపాటి బాబ్జి,యాళ్ల ఏసుబాబు,జువ్వల ముసలయ్య,రాపా అప్పన్న,మారెళ్ల అప్పన్నబాబు, అంబటి అప్పోజి,బీజ అప్పలరాజు,గుబ్బల కుమార్, కుడుముల శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

# అన్నవరంలో నేడు వైసీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం

--జయప్రదం చేయాలని ముద్రగడ గిరిబాబు పిలుపు



**కాకినాడ జిల్లా మే 23 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** సమగ్ర ఓటర్ జాబితా సర్వేపై బూత్ స్థాయి ఏజెంట్లకు సంపూర్ణ అవగాహన కల్పిం చేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియో జకవర్గ స్థాయి అత్యవసర సమావేశం నిర్వహి స్తున్నట్లు ప్రత్తిపాడు నియో జకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు తెలి పారు. ఆదివారం మధ్యా హ్నం 3 గంటలకు శంఖ వరం మండలం అన్న వరం దేవ స్థానం నర్సరీ గార్డెన్ ఎదురుగా ఉన్న కేకే ఫంక్షన్ హాల్లో ఈ సమావేశం జరుగనుంది.ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని గిరిబాబు పిలుపునిచ్చారు.బూత్ లెవెల్ ఏజెంట్లు సమగ్ర ఓటర్ జాబితా సర్వేపై పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతోనే ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా,జిల్లా పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు,ఎస్ఐఆర్ టాస్క్ ఫోర్స్ సభ్యులు బి వి ఆర్ చౌదరి,ఒమ్మి రఘురామ్,వాసిరెడ్డి జమీల్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.బూత్ లెవెల్ ఏజెంట్లు,గ్రామ అధ్యక్షులు,గ్రామ ముఖ్య నాయకులు,ఎంపీటీసీలు,జెడ్పీటీసీలు,ముఖ్య కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై ఈ సమావేశంలో ఇచ్చే సమాచారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు.

# మానవ సేవయే మాధవ సేవ అనే పదానికే మారుపేరు బద్దే నాయక్

జీ తెలుగు న్యూస్ హెల్త్‌కేర్ అవార్డును అందుకున్న ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్. రోగగ్రస్తుల సేవలో భాగస్వామ్యం కావడం నా అదృష్టం. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ సేవలపై ప్రశంసలు కురిపించిన కేంద్ర మంత్రులు,తెలంగాణ గవర్నర్.

**కళ్యాణదుర్గం : ప్రజా జ్యోతి న్యూస్,మే 23 వ తేదీన.** నేడు వైద్య-ఆరోగ్య రంగంలో విశేష సేవలు అందిస్తూ,సమాజ శ్రేయస్సే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఉత్తమ వైద్యులను,స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించేందుకు,జాతీయ ప్రముఖ మీడియా సంస్థ " జీ తెలుగు న్యూస్ " ప్రతిష్టాత్మక అవార్డుల వేడుకను నిర్వహించింది.2025-2026 సంవత్సరానికి గాను ఆరోగ్య రంగంలో అద్భుతమైన సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ వేడుకలో పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా,క్షయ (టి.బి) వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం,వారి పునరావాసం కోసం నిరంతరం శ్రమిస్తూ,తమ ఉదారతను చాటుకుంటున్న అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం వాసి,పట్టణ ప్రజలకు సేవలందిస్తున్న " ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ " ప్రతిష్టాత్మక అవార్డు "ను దక్కించుకుంది.ఈ కార్యక్రమంలో భాగంగా నేరుగా కేంద్ర మంత్రి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్. " సమాజంలో వెనుకబడిన వారి కన్నీరు తుడవడమే నిజమైన దేశభక్తి. "ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులకు కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును ప్రదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ,ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలకు తోడుగా ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ వంటి స్వచ్ఛంద సంస్థలు టి.బి వ్యాధిగ్రస్తుల కోసం చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు.గవర్నర్ ప్రత్యేక అభినందనలు అందిస్తూ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ సమాజంలో వెనుకబడిన,అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం చూపిస్తున్న చొరవను తెలంగాణ గౌరవ గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల గారు ప్రత్యేకంగా



అభినందించారు.బద్దేనాయక్ సేవా దృక్పథం ఎందరికో ఆదర్శమని గవర్నర్ కొనియాడారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు - ముఖ్య అతిథులు. వైభవంగా జరిగిన ఈ అవార్డుల ప్రధానోత్సవంలో రాజకీయ, వైద్య,సామాజిక రంగాలకు చెందిన పలువురు మరియు ప్రముఖులు ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగింది. శ్రీ దామోదర రాజనర్సింహ (తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి) డాక్టర్ సంజయ్ కుమార్ (జగిత్యాల శాసనసభ్యులు, ప్రముఖ కంటి వైద్యులు) శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (తెలంగాణ ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు) శ్రీమతి ప్రీతి రెడ్డి (మల్లారెడ్డి విద్యాసంస్థల చైర్‌పర్సన్) సేవే పపరమావధిగా ముఖ్యంగా ప్రార్థించే పెదవుల కన్నా,సాయం చేసే చేతులే మిన్న. అవార్డు గ్రహీత బద్దేనాయక్ గారు మాట్లాడుతూ,జీ తెలుగు న్యూస్ వారు తమ సేవలను గుర్తించి ఈ అవార్డును అందించడం బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.టి.బి వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన పోషకాహారం,వైద్య సహాయం అందిస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపడమే తమ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తరిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. వైద్య రంగంలో మానవత్వంతో సేవలందిస్తున్న మహనీయులను గుర్తించి,గౌరవించిన జీ తెలుగు న్యూస్ యాజమాన్యాన్ని, నిర్వాహకులను పలువురు అభినందించారు.అవార్డును అందుకున్న చైర్మన్ బద్దే నాయక్ కు కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు కొనియాడుతూ, బద్దె నాయక్ సేవలు పట్ల ప్రశంశలు కురులిస్తున్నారు.

# సూర్యలంక బీచ్‌లో పర్యాటకులకు ఉచిత వైద్య సేవలు

**అత్యవసర పరిస్థితుల్లో వెంటనే చికిత్స**
**అందేలా పీహెచ్‌సీ ఏర్పాటుకు కలెక్టర్ ఆదేశాలు**

**బాపట్ల మే 23 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి)** వేసవి సెలవులు, వారాంతపు రద్దీ నేపథ్యంలో సూర్యలంక బీచ్‌కు వచ్చే పర్యాటకుల భద్రత, ఆరోగ్య పరిరక్షణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. బీచ్ ప్రాంతంలో అత్యవసర పరిస్థితుల్లో వెంటనే వైద్య సహాయం అందించేందుకు తుఫాను రక్షిత భవనంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, ఐఏఎస్ తెలిపారు.శనివారం సూర్యలంక బీచ్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ ఏర్పాటు చేస్తున్న పీహెచ్‌సీ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రోజు పెద్ద సంఖ్యలో పర్యాటకులు బీచ్‌ను సందర్శిస్తున్న నేపథ్యంలో వారికి తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు.పీహెచ్‌సీలో అవసరమైన వైద్య సిబ్బంది, ప్రాథమిక చికిత్స పరికరాలు, అత్యవసర మందులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్. విజయమ్మను ఆదేశించారు. వడదెబ్బ, అలసట, చిన్నపాటి ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే చికిత్స అందించే విధంగా కేంద్రాన్ని సన్నద్ధం చేయాలని సూచించారు.పర్యాటకులతో పాటు సూర్యలంక పరిసర ప్రాంత ప్రజలకు కూడా ఈ వైద్య కేంద్రం ద్వారా మెరుగైన ఆరోగ్య సేవలు అందనున్నాయని కలెక్టర్ తెలిపారు. బీచ్ ప్రాంతంలో





ప్రజలకు మరింత భద్రత, సౌకర్యాలు కల్పించే దిశగా జిల్లా పరిపాలన చర్యలు కొనసాగిస్తోందన్నారు.కలెక్టర్ వెంట మెప్మా పీడీ మరియు ఇంచార్జి జిల్లా పర్యాటక శాఖ అధికారి ఆనంద్ సత్యపాల్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్. విజయమ్మ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని జయించేందుకు పోలీసులకు ధ్యాన శిక్షణ

**జిల్లా వ్యాప్తంగా నాలుగు కేంద్రాల్లో ప్రత్యేక సెషన్లు**

**బాపట్ల మే 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నిరంతరం ఒత్తిడితో కూడిన విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి మానసిక ప్రశాంతత కల్పించేందుకు బాపట్ల జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ధ్యాన, యోగా శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సూచనల మేరకు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.జిల్లా పోలీస్ విభాగంతో పాటు మెరైన్, ఇంటెలిజెన్స్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది కూడా శిక్షణలో పాల్గొంటున్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి ఏకాగ్రత పెంచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. శ్రీరామచంద్ర మిషన్‌కు చెందిన హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ జిల్లా కోఆర్డినేటర్ మల్లేశ్వరి ధ్యానం ద్వారా భావోద్వేగ నియంత్రణ, మానసిక స్థిరత్వం, శారీరక ఆరోగ్యం ఎలా మెరుగుపడతాయో సిబ్బందికి వివరించారు. ప్రిసెప్టర్ జ్యోతి, వాలంటీర్లు విజయలక్ష్మి, గీతిక,



రామచంద్రశేఖర్‌లు ధ్యాన పద్ధతులను ప్రాక్టికల్‌గా చూపించి మార్గదర్శకత్వం చేశారు.జిల్లా వ్యాప్తంగా బాపట్ల, రేపల్లె, వేమూరు, పర్చూరు-ఇంకొల్లు పరిధిలో ఏర్పాటు చేసిన నాలుగు ప్రధాన కేంద్రాల్లో ఈ శిక్షణ కొనసాగుతోంది. మొత్తం మూడు సెషన్లుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఒక్కో సెషన్ మూడు రోజుల పాటు సాగనుంది. తొలి సెషన్ శుక్రవారం ప్రారంభమై ఆదివారం ముగియనుంది.శనివారం జిల్లా పోలీస్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్ పాల్గొని ధ్యాన ఆసనాలు చేశారు. ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు పని చేసే పోలీసులకు ధ్యానం మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా విధి నిర్వహణలో మరింత సమర్థతను పెంచుతుందని ఆయన పేర్కొన్నారు.మొదటి సెషన్‌లో జిల్లా పోలీస్ మైదానంలో 220 మంది అధికారులు, సిబ్బంది పాల్గొనగా, జిల్లా వ్యాప్తంగా నాలుగు కేంద్రాల్లో కలిపి సుమారు 400 మంది పోలీస్ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొన్నారు.

# ప్రజల చెంతకు పిజిఆర్ఎస్

**తాళ్లపూడి, మే 23,ప్రజాజ్యోతి న్యూస్**




ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'స్పందన' కార్యక్రమాన్ని ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ తాళ్లపూడి మండల ప్రజానీకానికి జిల్లా కలెక్టర్ కార్యాలయం దూరంగా ఉండటంతో వృద్ధులు, మహిళలు, రైతులు తమ వినతులను అక్కడికి వెళ్లి ఇవ్వలేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రజలు ఇకపై కలెక్టరేట్ కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. (పిజిఆర్ఎస్) లో ఇచ్చే వినతి పత్రాలను సైతం ప్రతి సోమవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమంలోనే అందజేయవచ్చని ఎమ్మార్వో స్పష్టం చేశారు. 40 కి.మీ దూరంలో ఉన్న కలెక్టరేట్ కు వెళ్లకుండా మండల స్థాయిలోనే సమస్యలు చెప్పుకునే అవకాశం ఉందన్నారు. పింఛన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలు, సర్టిఫికెట్లు, ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి పలు రకాల ప్రజా సమస్యలపై వినతులు ఇవ్వవచ్చని ఎమ్మార్వో తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు స్పందన నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వచ్చే సోమవారం నుండే ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

# ఇసుకమయంగా మారిన రోడ్లు



**తాళ్లపూడి , మే 23,ప్రజాజ్యోతి న్యూస్** నిన్న మొన్నటి వరకు తాళ్లపూడి మండలంలో ఇసుక రవాణా కారణంగా ఇసుక లారీల నుండి జారిపడి ఇసుక మేటలను తలపించే విధంగా ఏటి గట్టు రోడ్డు తలపిస్తోంది. వాహనదారులు రాత్రి వేళల్లో చిన్న చిన్న ప్రమాదాలకు గురి అయి గాయాల పాలవుతున్నారు. ముఖ్యంగా వేగేశ్వరపురం నుండి ప్రక్కిలంక వరకు ఎక్కడ ఇసుక అక్కడే అన్నట్టుగా రోడ్డుకి ఇరువైపులా ఇసుక ఇబ్బందికరంగా మారింది. ర్యాంపు నిర్వాహకులు రోడ్లను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రోడ్డు వేసుకున్న అడ్డపుంత గ్రామస్తులు

కాట్రేనికోన,



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం సాధారణంగా అధికారుల పర్యవేక్షణలో కాంట్రాక్టర్లు రోడ్లు నిర్మిస్తుంటారు. ఇందుకు భిన్నంగా దొంతికుర్రు పంచాయతీ పరిధిలోని అడ్డపుంత కు చెందిన గ్రామస్తులు అంతా ఏకమై గ్రావెల్ రోడ్డును నిర్మించుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలుఈ విధంగా ఉన్నాయి.ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ఇటీవల ఈ ప్రాంతంలో గ్రావెల్ రోడ్డు నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. గెద్దనపల్లి,పోరా పేట విద్యార్థులు పలువురు ఈ మార్గం ద్వారా దొంతుకుర్రు హై స్కూల్ కు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ ప్రాంతంలో పండిన కొబ్బరి, వరి పంటలను ఈ మార్గం ద్వారానే రైతులు రోడ్డుకు చేరవేస్తుంటారు. ఈ రహదారి పక్కన కాశి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి స్థలాన్ని కొనుగోలు చేశాడు. గతంలో కొంతమంది రైతులు స్థలాన్ని కొనుగోలు చేసి రోడ్డు వేయాలని పంచాయతీకి సంబంధిత డాక్యుమెంట్స్ సమర్పించారు. అయితే సరిహద్దుదారుడు రోడ్డును అడ్డుకునేందుకు అడ్డంగా కర్రలు పాతాడు. అంతేకాక తహసిల్దార్ కు ఫిర్యాదు చేశాడు. దీంతో తహసిల్దార్ రవికిరణ్ ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఇరు వర్గాలకు సర్వే నిమిత్తం నోటీసులు ఇవ్వాలనిసర్వేయర్ను ఆదేశించారు. శనివారం సంబంధిత అధికారులు సర్వే నిర్వహించేందుకు ఆ ప్రాంతానికి వెళ్లారు. ఉమ్మడి రహదారి కావడంతో ఆ గ్రామస్తులంతా పెద్ద ఎత్తున ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఫిర్యాదుదారుడు సర్వేకుసహకరించలేదని అధికారులు తెలిపారు. దీంతో ఆగ్రహం కట్టలు తెంచుకున్న గ్రామస్తులందరూ ఏకమై తామే స్వయంగాఅధికారుల సమక్షంలోగ్రావెల్ రోడ్డు నిర్మించారు.

# గుంతకల్లు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్



**గుంతకల్లు మే 23 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణం పురపాలక సంఘం ఆధ్వర్యంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" పట్టణ పారిశుధ్యాన్ని మార్చడం మరియు ఘన వ్యర్థాల నిర్వహణను బలో పేతం చేయడం లక్ష్యంగా, మే 23 నుండి జూన్ 20 వరకు నెల రోజుల పాటు జరిగే ఒక భారీ పారిశుధ్య కార్యక్రమం ని నేడు గుంతకల్లు పట్టణము నందు మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి, మరియు ఎమ్మెల్యే సోదరులు పట్టణ ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఈ కార్యక్రమం కింద సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడరాదని అని పర్యావ రణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ఇంటి నుంచే ఒక బ్యాగ్ తీసుకొని వెళ్లాలని కోరారు, అలాగే షాప్స్ నిర్వాహకులు గూడ సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను అమ్మగూడ దు అని, ప్రతి ఇంటి నందు ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే చెత్తను మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని బయట వేయకుండా సహకరించాలని కోరారు. పౌర పరిశుభ్రతలో వ్యవస్థాగత మెరుగుదలలను నిర్ధారించడానికి వారం వారం అనే ఒక నిర్మాణాత్మక పద్ధతి ని ఉపయోగిస్తుంది అని వారాల వారీగా దృష్టి సారించాల్సిన అంశాల ను కమిషనర్ వివరించారు. మొదటి వారం: చెత్తాచెదారం పేరుకుపోయిన ప్రదేశాలను తొలగించడం మరియు రోడ్లు, బహిరంగ ప్రదేశాలను క్షుణ్ణంగా శుభ్రపరచడం. రెండవ వారం: రుతుపవనాలకు ముందు సన్నద్ధతను నిర్ధారించడానికి మరియు నీరు నిలిచిపోకుండా నివారించడానికి వర్షపునీటి కాలువలు, నల్లాలు మరియు వెనుక సందులను శుభ్రపరచడం. 3వ వారం: వ్యర్థాలను వాటి మూలం వద్దనే వేరు చేయడాన్ని నొక్కి చెప్పడం మరియు మార్కెట్లు, హోటళ్లు, సంస్థల వంటి భారీ వ్యర్థాలను ఉత్పత్తి చేసేవారిలో నిబంధనల పాటించడాన్ని నిర్ధారించడం. 4వ వారం: మూల్యాంకనం, నిరంతర సామాజిక అవగాహన, మరియు స్వయం సహాయక బృందాలు మరియు నివాసి సంక్షేమ సంఘాల సమీకరణ పట్టణము నందు ప్రతి పౌరులు ప్రతి వారం అన్ని కార్యక్రమాలలో పాల్గొని స్వచ్ఛ్ ఆంధ్ర లో భాగంగా ఆపరేషన్ క్లీన్స్వీప్ కార్యక్రమా న్ని విజయవంతం చేయవల సిందిగా ప్రజలకు కమిషనర్ తెలియజేశారు.

# రేలా ఉత్సవ సభకు కూనవరం నుంచి ఆదివాసి యువత దండయాత్ర





**34 మంది వాలంటీర్లు రంపచోడవరానికి బయల్దేరు**

**ఆదివాసి సంస్కృతి పరిరక్షణకు భారీ పిలుపు**

**కూనవరం, మే 24:** ప్రజా జ్యోతి పోలవరం జిల్లా కూనవరం మండలంలోని టేకుల బోరు పున్నెం ముత్తయ్య స్తూపం వద్ద నుంచి ఆదివాసి యువకులు భారీ ర్యాలీగా కూనవరం బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించారు. రేపు రంపచోడవరం కేంద్రంలో జరగనున్న ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలోని "రేలా ఉత్సవ" భారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కూనవరం మండలం నుంచి 34 మంది ఆదివాసి యువకులను వాలంటీర్లుగా పంపించారు. 12 మండలాల నుంచి వేలాదిగా తరలివచ్చే ఆదివాసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలందించేందుకు ఈ వాలంటీర్ల బృందం ముందుకు రావడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న రేలా ఉత్సవ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాబు బొర్రయ్య పాయం, సీతారామయ్య, రైతు సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు, తెల్లం తమ్మయ్య, మాడెం బాబురావు, వియికా నారాయణ, మడకం నాగమణి, ఎంపీటీసీ ధర్మల అమ్మాజీ, సీఐటీయూ నాయకుడు తాలూరి శ్రీనివాస్, వూయిక కన్నయ్య, ఎస్ఎఫ్ఐ నాయకుడు సోడి వినోద్, పీఎన్ఎం జెట్టి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేగేశన జన్మదిన వేడుకలు గాయపడిన కార్యకర్తకు లక్ష రూపాయల సాయం





**బాపట్ల మే 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు జన్మదిన సందర్భంగా బాపట్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టీం వేగేశన ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల మండలం అడవి పంచాయతీ పాండురంగాపురం కొత్త వాడరేవు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, 108 బూత్ ఇంచార్జి వారి సుబ్రమణ్యం రెడ్డి ఇటీవల తాడిచెట్టు మీద నుంచి పడిపోవడంతో కాలుకు తీవ్ర గాయం కావడంతో ఆయనను పరామర్శించారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాస రెడ్డి సుబ్రమణ్యం రెడ్డికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల టీడీపీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, చెన్నుపాటి కిషోర్, పాండురంగపురం టీడీపీ నాయకులు కుక్కల శ్రీనివాస రెడ్డి, బాల కోటేశ్వరరావు, లక్ష్మారెడ్డి, సమ్మెట మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చింతూరులో తీవ్ర వడగాలుల నేపథ్యంలో ఐ డి డి ఏ పి ఓ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు





**చింతూరుమే 23ప్రజాజ్యోతి** తీవ్ర వడగాల్పులు వీస్తున్న సందర్భంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి అత్యవసర సేవలను వినియోగించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్ పేర్కొన్నారు. పోలవ రం జిల్లాలో రాబోయే నాలుగు రోజు లపాటు తీవ్ర వడగాలులు వీచే అవ కాశం ఉండటం తో పాటు 44లీజ కంటే అధిక ఉష్ణో గ్రతలు నమోదయ్యే సూచనలు ఉన్న నేపథ్యంలో, ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ఐటీడీఏ చింతూరు ఆధ్వర్యంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్ తెలిపారు. వడగా లుల ప్రభావం అధికంగా ఉండే అవకాశ మున్నందున ప్రజలు మధ్యాహ్న సమయంలో అత్యవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలని, తగినంత నీరు, ద్రవ పదార్థాలు తరచుగా తీసుకోవాలని సూచిం చారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధప డుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు పాటిం చాలని పేర్కొన్నారు. వడగాలుల కారణంగా ఆరోగ్య సమస్యలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తిన ప్పుడు ప్రజలు వెంటనే క్రింది కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

**కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్లు:**
9490026397,8121729228

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, అవసరమైన అత్యవసర సేవలను అందుబాటులో ఉంచినట్లు ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

# సంస్మరణ సభకు తరలిరండి

## డాబ రమేష్




**కంబదూరు, మే 23:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం ములకనూరు గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండలధ్యక్షుడు డాబ రమేష్, తండ్రి పాతన్న ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఈనెల 25వ తేదీన ములకనూరు గ్రామంలో సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు రమేష్ తెలిపారు. తన తండ్రి స్మారకార్థం నిర్వహించే ఈ కార్యక్రమానికి దళిత ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పని ప్రదేశంలో త్రాగునీరు నీడ కల్పించాలి కాట్రేనికోన ఎంపీడీవో మరియు ప్రోగ్రాం అధికారి రాజేశ్వరరావు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామ పంచాయతీ వీబీజీ రామ్ జీ (MGNREGs) పని ప్రదేశాన్ని ఎంపీడీఓ ప్రోగ్రాం అధికారి బి రాజేశ్వర్ రావు సందర్శించారు. ఉపాధి హామీ వేతనదారు వారీగా మస్టర్స్ తనిఖీ చేశారు. పని ప్రదేశంలో నీడ, మంచినీటి వసతి కల్పించాలని క్షేత్ర సహాయకులు శ్రీరామ్ ను ఆదేశించారు. ప్రస్తుత వడగాలులు (హీట్ వేవ్స్) తీవ్రత దృష్ట్యా ఉదయం 6:00 గంటల నుండి 11:00 గంటల లోపు మాత్రమే పనులు ముగించే విధంగా చర్యలు చూపాలని సూచించారు. ఉపాధి హామీ శ్రామికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్న కారణంగా తగు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలు చెడు వ్యసనాల బారిన పడకుండా తల్లితండ్రులే ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారి భవితకు బంగారు బాట వేయాలని కోరారు. సందర్శిన లో చెయ్యేరు గ్రేడ్ 5 కార్యదర్శి ప్రవీణ్, జూనియర్ సహాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

# మహిపాల చెరువు శ్రీనివాస పేట సమీపంలో రోడ్డు ప్రమాదం



**ముగ్గిరికి తీవ్ర గాయాలు... ఒకరు స్పాట్ డెడ్....**

**ముమ్మిడివరం ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ముమ్మిడివరం మండలం మైపాల చెరువు సమీపంలో శ్రీనివాస పేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఒకరు సంఘటన స్థలంలోని మృతి చెందారు. అమలాపురం నుండి వైజాగ్ వెళుతున్న బస్సు కాకినాడ నుండి అమలాపురం వెళ్తున్న ఐ20 కారు ఎదురెదురుగా ఢీకొట్టుకోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. గాయపడిన వారిని అమలాపురం ఆసుపత్రికి తరలించి తరలిం చారు. వీరు మామిడికుదురు మండలానికి చెందిన వారీగా గుర్తించారు.

# అయిదుగురు విద్యార్థులకు 25వేల ప్రోత్సహక నగదు బహుమతి.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. మే 23.** వేడంగి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పదవ తరగతి పరీక్షలలో 500 మార్కులు దాటిన ఐదుగురు బాలికలకు వేడంగి కి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు భూపతిరాజు వెంకట నర్సింహరాజు 20వేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. అయన కుమారుడు సుబ్బరాజు 5000 రూపాయలను అందచేశారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు భూపతిరాజు వెంకట నర్సింహరాజు తన 94 పుట్టినరోజు సందర్భంగా వారి నివాస గృహంలో జరిగిన పుట్టినరోజు వేడుకలలో ఈ బహుమతులు విద్యార్థుల కు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలో విద్య ద్వారా మంచి స్థాయికి వెళ్ళిన వారిని చూసి ఎప్పుడూ ఆనందిస్తానని అన్నారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కొట్టి భాస్కరరావు బొలిశెట్టి విశ్వేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుబ్బల రామచంద్ర రావు స్థానిక పెద్దలు కొండేటి యజ్ఞ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు

## నిందితురాలి అరెస్ట్ : సీపీ రష్మీ పెరుమాళ్

**హుస్నాబాద్ :** మంచినీళ్ళ బండ గ్రామంలో కలకలం రేపిన బోయిని రాజ్యలక్ష్మి-రాజవ్వ హత్య ఉదంతం దొంగతనం కాదు, కుటుంబ కలహాల నేపథ్యంలో చిన్న భార్యే చేసిన హత్యగా పోలీసులు తేల్చారు. నిందితురాలిని అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

**కేసు వివరాలు:** మంచినీళ్ళ బండ గ్రామానికి చెందిన బోయిని కనకయ్య వ్యవసాయంతో పాటు హమాలీ పని చేస్తుంటాడు. ఇతనికి ఇద్దరు భార్యలు. పెద్ద భార్య రాజ్యలక్ష్మి, చిన్న భార్య బోయిని రాధ. ముగ్గురు కలిసి ఒకే ఇంట్లో నివసిస్తున్నారు. 21-5-2026న కనకయ్య హమాలీ పని నిమిత్తం కట్కూర్ గ్రామానికి వెళ్ళాడు. గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి పెద్ద భార్య రాజ్యలక్ష్మిపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచి, మెడలోని 3.5 తులాల బంగారు పుస్తెల త్రాడును ఎత్తుకెళ్ళినట్లు కనకయ్యకు సమాచారం అందింది. బాధితురాలిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, కనకయ్య ఫిర్యాదు మేరకు అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అసలు నిజం:కేసు నమోదు చేసుకున్న అక్కన్నపేట పోలీసులు రంగంలోకి దిగి లోతుగా దర్యాప్తు చేపట్టారు. దొంగతనం జరిగినట్లుగా సృష్టించిన సీన్‌పై అనుమానం రావడంతో విచారించగా, అసలు నిజం బయటపడింది. కుటుంబ గొడవల నేపథ్యంలో కనక్కయ్య పెద్ద భార్య యొక్క పెత్తనం ఎక్కువ అయి, ప్రతి దానికి చిన్న భార్య ను అనుమానం వ్యక్తం చేస్తూ తిడుతుండేది.




21-05-2026 పెద్ద భార్య చిన్న భార్యతో గొడవ పెట్టుకున్నది. రాజ్యలక్ష్మి నిద్రిస్తున్న సమయంలో , రాధతో ఊకె లొల్లిపెట్టుకుందని ఇంట్లో ఉన్న కర్రతో రాజ్యలక్ష్మి తలపైన చిన్న భార్య బోయిని రాధనే పెద్ద భార్య రాజ్యలక్ష్మిని తీవ్రంగా గాయపరిచి హత్య చేసినట్లు తేలింది. తను చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి, జిల్లాలో దొంగలు పడుతున్నారనే విషయాన్ని ఆసరాగా తీసుకుని, తానే మెడలోని బంగారాన్ని తీసివేసి ఒక దగ్గర భద్ర పరిచి, కదలికలు లేకుండా పడి ఉన్న రాజ్యలక్ష్మి చూసి చనిపోయింది అనుకొని, ఇంటి ముందుకు వెళ్ళి పెద్ద పెద్దగా కేకలు వేస్తూ, గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసి హత్య చేసినట్లుగా తప్పుడు ప్రచారం సృష్టించింది. పోలీసులు నిందితురాలు బోయిని రాధను అరెస్ట్ చేసి, జుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.

# ప్రజల ప్రాణ భద్రత కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

జిల్లా ఎస్పీ డి.జానకి,
జిల్లాలోని 16 పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత వాహన తనిఖీలు
నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు
డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్పై కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ హెచ్చరిక

**మహబూబ్ నగర్ :** జిల్లా మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణ మరియు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసులు శుక్రవారం రాత్రి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. . జిల్లాలోని 16 పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు మరియు చెక్పోస్టుల వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన కూడలి వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు



మరియు ప్రయాణికులు సీట్ బెల్ట్ వినియోగించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కేవలం కొన్ని నిమిషాల నిర్లక్ష్యం ప్రాణ నష్టానికి దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# పీఎస్ఓలు, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది విధుల్లో అత్యున్నత ప్రమాణాలు పాటించాలి





**కరీంనగర్ :** కరీంనగర్ప్రజాప్రతినిధులు,వీఐపీల భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో పీఎస్ఓలు, బాంబ్ డిస్పోజల్ డాగ్ స్క్వాడ్ సిబ్బంది అత్యంత అప్రమత్తత, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని కరీంనగర్ ఏఆర్ ఏసీపీ ప్రతాప్ ఆదేశించారు. శనివారం కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని తన కార్యాలయంలో ఏఆర్ సిబ్బందితో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రతాప్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రామాణిక విధానాలు ఎస్ ఓ పిఎస్ ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. విభాగాల వారీగా ఆయన సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు: పీఎస్ఓలు వీఐపీల భద్రతనే ప్రథమ కర్తవ్యంగా భావించాలి. ఆయుధాల నిర్వహణ, రూట్ చెకింగ్, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలి. వీఐపీల ప్రయాణ ప్రణాళికల గోప్యతను ఖచ్చితంగా పాటించాలి. బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ సాంకేతిక పరిజ్ఞానం, మానసిక దృఢత్వం, సమయస్ఫూర్తితో పనిచేయాలి. ఈ విభాగంలో జరిగే చిన్న పొరపాటైనా తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉన్నందున అత్యంత జాగ్రత్త వహించాలి. డాగ్ స్క్వాడ్: హ్యాండ్లర్లు తమ శునకాల పట్ల ప్రేమ, ఓపికతో వ్యవహరిస్తూ వాటి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలి. హ్యాండ్లర్ మెదడు కుక్క ముక్కు సమన్వయంతోనే ఆపరేషన్లు విజయవంతమవుతాయి. వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణే విజయానికి మూలమని, ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఏసీపీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రిజర్వు ఇన్స్పెక్టర్ అడ్మిన్ రజినీకాంత్, ఆర్ఎస్సైలు నీలవేణి రాజు, కార్తీక్ మరియు ఇతర పోలీస్ సిబంది పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాలకు భూమిపూజ:

### రూ.99.55 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శ్రీకారం

**హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లాప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పరిధిలో తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయ నిర్మాణానికి శనివారం అత్యంత వైభవంగా భూమిపూజ మహోత్సవం నిర్వహించారు. శంకర విజయేంద్ర సరస్వతి స్వామి దివ్య సమక్షంలో జరిగిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఎ. రేవంత్ రెడ్డి పాల్గొని భూమిపూజ నిర్వహించారు. యాదగిరిగుట్ట టెంపుల్ సిటీని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా రూ.99.55 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు ఆలయ అనుబంధ అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు చేశారు. తెలంగాణలోనే అతిపెద్ద వేద పాఠశాల సముదాయాన్ని రూ.43.80 కోట్ల అంచనా వ్యయంతో 15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్నారు. సంప్రదాయ ఆశ్రమ గురుకుల పద్ధతిలో 300 మంది విద్యార్థులకు వసతితో కూడిన వేద విద్య అందించేందుకు ఈ పాఠశాల రూపొందించబడుతోంది. ఇందులో హోమాలు, యాగాలు నిర్వహించేందుకు ప్రత్యేక శాలలు, గోశాల కూడా ఏర్పాటు చేయనున్నారు. ఇదే సమయంలో భక్తుల సౌకర్యార్థం పలు కీలక నిర్మాణాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తికి బాపట్ల అధికారుల మర్యాదపూర్వక స్వాగతం



**బాపట్ల మే 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్లకు శనివారం విచ్చేసిన తెలంగాణ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ రేణుక యారాను బాపట్ల ఆర్డీవో గ్లోరియ, తహసీల్దార్ సలీమా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తితో కొద్దిసేపు సమావేశమైన అధికారులు, బాపట్ల ప్రాంత అభివృద్ధి, ప్రజా పరిపాలనకు సంబంధించిన అంశాలపై స్వల్పంగా చర్చించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు చేస్తున్న కృషిని న్యాయమూర్తి అభినందించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రెసిడెంట్‌గా కొల్లు త్రినాధవర్మ



**అమలాపురం మే 23 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**రాష్ట్ర ఆర్టీఐ విభాగ జోన్-2 వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొల్లు త్రినాధవర్మ నియమితులైన సందర్భంగా శనివారం అమలాపురం భట్నవిల్లిలో మాజీ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ నివాసంలో అమలాపురం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పినిపే శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువై పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కొల్లు త్రినాధవర్మకు సూచించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కొల్లు త్రినాధవర్మ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ జోన్-2 పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూతగాదాల గొడవలో ఐదు మంది పై కేసు నమోదు




**కంబదూరు మే 23:(ప్రజా జ్యోతి) న్యూస్** కంబదూరు మండల పరిధిలోని తిప్పేపల్లి గ్రామంలో ఎరుకల గోవిందప్ప పై, అతని సోదరుడు తో పాటు మరో నలుగురు కలసి భూ తగాదా విషయంలో గొడవ పడి ,భౌతిక దాడులకు పాల్పడినందున కేసు నమోదు చేశామని, ఐతే ఆ కేసు విచారణ లో భాగంగా 5గురిని ఈరోజు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశామని స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ శనివారం మీడియాకు తెలిపారు. వీరందరిని రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టు కు తరలించామని ఆయన చెప్పారు. అస్థి వివాదాలు తలెత్తినప్పుడు కోర్టు ద్వారా కానీ, లేదా ఆర్డీవో కోర్టులో లీగల్‌గా సమస్యను పరిష్కరించుకోవాలే కానీ ,చట్టాన్ని చేతులోకి తీసుకుని దాడులకు పాల్పడితే సహించే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు. కనుక ఈ విషయాన్ని మండల ప్రజలు గమనిస్తూ, భూతగధాలు, స్థల వివాదాలను శాంతియుత వాతావరణంలో సమస్యను చక్కదిద్దుకోవాల న్నారు. అలాకాకుండా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలకు బాధ్యులవుతారని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

### వైద్యుల నిర్లక్ష్యంతోనే పల్లవి మృతి తండ్రి ఆరోపణ

**సికింద్రాబాద్ :** మైనర్ సర్జరీ కోసం వచ్చిన తన కుతురు పల్లవి వైద్యుల నిర్లక్ష్యంతోనే చనిపోయిందని తండ్రి ఆరోపించాడు. సీనియర్ డాక్టర్ లేకుండా ట్రైనీ డాక్టర్స్ చేయడం వలననే తన కూతురు చనిపోయిందని అన్నాడు. తన కూతురుకు శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ పేరు ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించాడు. తన కూతురు మృతికి కారణమైన డాక్టర్ ను వదిలే ప్రసక్తి లేదని అన్నారు. సూపరింటెండెంట్ డా. వాణి మాట్లాడుతూ మృతిపై నిజ నిర్ధారణ చేయడం కోసం ముగ్గురు వైద్యులతో విచారణ కమిటీ వేశాము. రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. ఇంచార్జి డాక్టర్ లేకుండా శస్త్ర చికిత్స అనేది అసత్య ఆరోపణ. ఇంచార్జ్ డాక్టర్ లేకుండా ఎటువంటి శస్త్ర చికిత్సలు కూడా చేయడం జరగదన్నారు. రెండు సార్లు శస్త్ర చికిత్సలు అందించిన మాట వాస్తవం. మొదటి సారి చికిత్స పూర్తి అయిన తరువాత రక్తస్రావం ఆగకపోవడంతో మరుసటి రోజు మరో మారు శస్త్ర చికిత్స అందించారు.

# పోరాటాలు ద్వారానే ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం





రెండు పూటలా పని విధానాన్ని రద్దు చేయండి

పేస్ యాప్ విధానం తక్షణమే రద్దు చేయాలి

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**మదనపల్లె మే 23 ప్రజా జ్యోతి** పోరాటాలు ద్వారానే ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందామని,రెండు పూటలా పని విధానాన్ని రద్దు చేయాలని,పేస్ యాప్ విధానం తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం కలకడ మండలం బాటవారిపల్లి దగ్గర జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అనంతరం కూలీలతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని,గ్రామీణ పేదలకు ఉపాధి హక్కును కాపాడాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న జి-రామ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకమే వేలాది మంది నిరుపేద పేద కుటుంబాలకు ఆధారంగా నిలుస్తోందని అన్నారు .కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త విధానాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా ఉన్నాయని విమర్శించారు.జాతీయ గ్రామీణ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి కేంద్రం బడ్జెట్ లో వేల కోట్ల రూపాయల కోత విదించిందని ధ్వజమెత్తారు గ్రామీణ కూలీల జీవనోపాధిని దెబ్బతీసే చర్యలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పనుల్లో అమలు చేస్తున్న రెండు పూటల ఫేస్ యాప్ విధానం వల్ల కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాంకేతిక సమస్యల కారణంగా హాజరు నమోదు కాక వేతనాలు నిలిచిపోతున్నాయని అన్నారు.పని ప్రదేశాల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడం, త్రాగు నీరు, గుడారాలు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం అందించాల్సిన పలుగు, పార, తట్టలు వంటి పనిముట్లు కూడా సరఫరా చేయాలని కోరారు. పనిచేసిన ఉపాధి హామీ కూలీలకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు అమర్ నాథ్ కుమార్, ఓబులేసు, రామలింగయ్య, కళావతి, చిన్న రెడ్డప్ప, యశోదమ్మ,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లాలో చెలరేగిపోతున్న మట్టి మాఫియా.. కానాల చెరువులో యథేచ్ఛగా అక్రమ త్రవ్వకాలు మంత్రి ఫరూక్ తనయుడు ఫిరోజ్ సిఫారసుతోనే త్రవ్వకాలు

గ్రామస్తుల ఆరోపణ.దాదాపు 50 ట్రాక్టర్లతో మట్టి తరలింపు..

చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారుల అధికార బలంతో ప్రభుత్వ సంపద దోపిడీ.. కలెక్టర్ స్పందించాలంటూ డిమాండ్.



**నంద్యాల:మే=23 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా కానాల గ్రామ చెరువు మట్టి అక్రమ త్రవ్వకాలు కలకలం రేపుతున్నాయి. అధికార పార్టీ అండతో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. నంద్యాల మండలం కానాల గ్రామంలోని చెరువు నుంచి యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. దాదాపు 50 ట్రాక్టర్లతో పగలు, రాత్రి తేడా లేకుండా చెరువును తవ్వేస్తున్నా అధికారులు కన్నెత్తి చూడకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నంద్యాల మండలంలోని కానాల గ్రామ చెరువు ఇప్పుడు మట్టి మాఫియాకు కామధేనువుగా మారింది. స్థానిక టీడీపీ నాయకులు రూల్స్ అన్నింటినీ తుంగలో తొక్కి.. యథేచ్ఛగా మట్టి త్రవ్వకాలు జరుపుతున్నారు. ఒకటి కాదు, రెండు కాదు.. ఏకంగా 50 ట్రాక్టర్లను రంగంలోకి దించి చెరువు గుండెను గుల్ల చేస్తున్నారు. అయితే, ఈ అక్రమ దందా వెనుక అసలు కథ వేరే ఉందనే ప్రచారం స్థానికంగా జోరుగా సాగుతోంది. రాష్ట్ర మంత్రి ఫరూక్ తనయుడు ఫిరోజ్ సిఫారసుతోనే తాము ఈ త్రవ్వకాలు జరుపుతున్నామంటూ సదరు నాయకులు అక్రమార్కులు బహిరంగంగానే చెప్పుకుంటున్నట్లు తెలుస్తోంది. మంత్రి కుమారుడి పేరు చెప్పి అధికారుల నోళ్లు నొక్కేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి." మంత్రి కుమారుడి పేరు చెప్పి ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతున్నా.. రెవెన్యూ అధికారులు మాత్రం తెలిసీ తెలియనట్లు నటిస్తున్నారు. అధికారుల పూర్తి ప్రమేయంతోనే, వారి అండదండలతోనే ఈ దందా సాగుతోందని కానాల గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలిసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన చెందుతున్నారు. అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా మారిన కానాల చెరువు మట్టి త్రవ్వకాలపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు.. మట్టి మాఫియాకు సహకరిస్తూ చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులు అందజేసిన






ఎమ్మెల్యే ఎంజీఆర్.

**తేది. 23/05/2026. ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్.పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో 82,665/- రూపాయిలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం మండలం కొరసవాడ గ్రామానికి చెందిన తూముల అశోక్ కుమార్ కు 41,870/-,ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కొత్తూరు మండలం సోమరాజుపురం గ్రామానికి చెందిన వండాన పార్వతి గారికి 40,795/- ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ధన్యవాదములు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు. పాతపట్నం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధ పడుతూ స్థానిక నాయకుల ద్వారా స్థానిక శాస నసభ్యులు మామిడి గోవిందరావు గారి దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ కుటుంబాలాకి 82,665/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్తోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

# గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో

**ఆపరేషన్ వజ్రపుహార్ కార్యక్రమం నిర్వహణ సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి**



**నంద్యాల:మే=23ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా వ్యాప్తంగా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు మరియు మాదకద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆపరేషన్ వజ్రపుహార్ కార్యక్రమం నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపియస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ~~ఎం~~ జావళి ఐపియస్ సూచనలతో గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి గారి ఆధ్వర్యంలో నేడు సమస్యాత్మక గ్రామమైన పెసరవాయి నందు తన సిబ్బందితో కలిసి "ఆపరేషన్ వజ్రప్రహార్" నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనుమానితులు మరియు నేరచరిత్ర గల వారి ఇల్లు పరిసర ప్రాంతాలు తనిఖీ చేయడం జరిగింది.అనంతరం అదే గ్రామంలో ఉన్న ఫ్యాక్షన్ పికెట్ ను తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని మోటారుసైకిళ్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అనుమానిత బెల్ట్ షాప్ లు ఇళ్లను కూడా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మహిళలు మరియు పిల్లలపై నేరాలు, ఆస్తి నేరాలు, రహదారి భద్రత/ట్రాఫిక్ నియమ నిబం ధనలు, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ మోసాలు, మాదకద్రవ్యాల నిర్మూలన, ఫ్యాక్షన్ మరియు రాజకీయ సంబంధిత సమస్యలు, శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత ప్రయోజనాలు, సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత మొదలైన అంశాలపై బహిరంగ సభలు నిర్వహించి అవగాహన కల్పించారు.

# నా పేరును దుర్వినియోగం చేస్తున్నారు"

**-- టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి ఫిరోజ్ ఖండన**



**నంద్యాల:మే=23ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా నంద్యాల మండలం కానాల గ్రామ చెరువులో జరుగుతున్న అక్రమ మట్టి త్రవ్వకాల వ్యవహారంలో తన పేరును అనవసరంగా లాగడం దారుణమని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మంత్రి ఫరూక్ తనయుడు ఫిరోజ్ తీవ్రంగా ఖండించారు. కానాల చెరువులో జరుగుతున్న మట్టి త్రవ్వకాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. కొందరు వ్యక్తులు తమ అక్రమ కార్యకలాపాలకు రాజకీయ రంగు పులిమేందుకు,అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికి తన పేరును వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఎవరు ఏ అక్రమాలు చేసినా వాటికి నేను బాధ్యుడిని కాను.నా పేరు చెప్పుకొని అక్రమ త్రవ్వకాలు చేస్తున్నారనే విషయం తెలిసి తీవ్ర ఆవేదనకు గురయ్యాను.ఇలాంటి చర్యలను నేను పూర్తిగా ఖండిస్తున్నాను" అని ఫిరోజ్ పేర్కొన్నారు. చెరువు మట్టి త్రవ్వకాల వ్యవహారంపై ప్రభుత్వం,జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని ఆయన డిమాండ్ చేశారు.అక్రమాలకు పాల్పడిన వారెవ్వరైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తన కుటుంబం లేదా తన రాజకీయ పదవిని అడ్డుపెట్టుకొని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సహించబోమని ఫిరోజ్ హెచ్చరించారు.ప్రజల్లో గందరగోళం సృష్టించేలా తన పేరును వాడటం బాధాకరమని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# నేడు బనగానపల్లె నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు - 2026




**బనగానపల్లె :మే=23ప్రజాజ్యోతి** తెలుగుదేశం పార్టీ ఆత్మగౌరవ ప్రతీక అయిన మహానాడు 2026 సందర్భంగా స్థలం: జి యస్ యస్ ఫంక్షన్ హాల్, బనగానపల్లె తేదీ: 24-05-2026, ఆదివారం. సమయం: ఉదయం 8:00 గంటలకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బనగానపల్లె నియోజకవర్గ స్థాయి మినీ మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడనుంది. పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులు, మండల, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, నందమూరి అభిమానులు, బీసీజేఆర్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరు తున్నాము.

# జూమ్ కాల్ లో పాల్గున్న

**ఎమ్మెల్యే ఎంజీఆర్.**





**తేది. 23/05/2026. ప్రజాజ్యోతి** హైబ్రిడ్ మహానాడు జూమ్ కాల్ లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ ఈనెల 27,28 వ తేదీలలో జరుగునున్న తెలుగుదేశం పార్టీ నిర్వహించనున్న హైబ్రిడ్ మహానాడు కార్యక్రమం ఏర్పాట్లపై తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ బాబు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన జూమ్ కాల్ సమావేశంలో పాల్గొన్న పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

# గొల్లప్రోలులో ఘనంగా ప్రారంభమైన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు(ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు, మే 23:గొల్లప్రోలు పురపాలక సంఘం పరిధిలో శనివారం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా 10వ వార్డులోని రోడ్లను శుభ్రపరిచి, డ్రైనేజీలను క్లీన్ చేసి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. ఈ సందర్భంగా మెప్మా సిబ్బంది వార్డులోని ప్రజలకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఇళ్లల్లోని చెత్తను వేరు చేసి మున్సిపల్ రిక్షాలకే అందజేయాలని, డ్రైనేజీలలో చెత్త వేయకూడదని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమం మే 23 నుండి జూన్ 26 వరకు నెల రోజుల పాటు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లోనూ నిరంతరాయంగా జరుగుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ కె. రఘుప్రసాద్, శానిటరీ సెక్రటరీలు, సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ నాలుగు వారాల పాటు జరిగే పారిశుధ్య విప్లవంలో పట్టణ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

# మృణాల్, పూజా హెగ్డేలతో వరుణ్ ధావన్ రొమాన్స్.. ‘హై జవానీ తో ఇష్క్ హోనా హై’ ట్రైలర్ విడుదల

బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్, స్టార్ హీరోయిన్లు మృణాల్ ఠాకూర్, పూజా హెగ్డే ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా హిందీ చిత్రం ‘హై జవానీ తో ఇష్క్ హోనా హై’. ప్రముఖ సీనియర్ దర్శకుడు, వరుణ్ ధావన్ తండ్రి డేవిడ్ ధావన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్ ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ చిత్ర ట్రైలర్ ఆసక్తికరమైన కోర్టు సీన్‌తో మొదలవుతుంది. వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ భార్యాభర్తలుగా నటిస్తుండగా, వరుణ్‌కు పిల్లలు కావాలని, కానీ మృణాల్ దానికి సిద్ధంగా లేకపోవడంతో వారు విడాకుల కోసం కోర్టు మెట్లెక్కుతారు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లిన వరుణ్ ధావన్, అక్కడ పూజా హెగ్డేను కలుసుకుని ప్రేమలో పడతాడు. అయితే ఊహించని విధంగా అటు మృణాల్ ఠాకూర్, ఇటు పూజా హెగ్డే ఇద్దరూ ఒకేసారి ప్రెగ్నెంట్ కావడంతో కథలో పెద్ద ట్విస్ట్ వస్తుంది. ఇలా ఇద్దరు మహిళల మధ్య ఇరుక్కుపోయిన వరుణ్ ధావన్, ఆ నిజం బయటపడకుండా మేనేజ్ చేస్తూ ఎలాంటి అబద్ధాలు ఆడాడు, ఎలాంటి గందరగోళ పరిస్థితులను ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథాంశం. ఇక ట్రైలర్‌తోనే మొత్తం కథను చెప్పేశాడు దర్శకుడు. వరుణ్, మృణాల్, పూజాలతో పాటు మనీష్ పాల్, చంకీ పాండే, జిమ్మీ షెర్గిల్, మౌని రాయ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాత రమేష్ తౌరానీ నిర్మించిన ఈ చిత్రం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




# ‘విక్రమ్’ సినిమాతో మొదలైన ప్రయాణం..

## 40 ఏళ్ల మైలురాయిని దాటిన ‘కింగ్’!

తెలుగు సినీ దిగ్గజం అక్కినేని నాగార్జున సినీ ప్రస్థానానికి నేటితో సరిగ్గా నలభై ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన సోషల్ మీడియా వేదికగా భావోద్వేగభరితమైన పోస్ట్ షేర్ చేశారు. తన జీవితంలో మే 23వ తేదీ ఎప్పటికీ మర్చిపోలేని అత్యంత ప్రత్యేకమైన రోజు అని ఆయన పేర్కొన్నారు. సరిగ్గా 40 ఏళ్ల క్రితం, అంటే 1986 మే 23న నాగార్జున హీరోగా పరిచయమైన తొలి చిత్రం ‘విక్రమ్’ విడుదలైంది. బాలీవుడ్ సూపర్ హిట్ ‘హీరో’ చిత్రానికి రీమేక్‌గా దర్శకుడు మధుసూధనరావు తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించి, నాగార్జునకు భారీగా అభిమానులను సంపాదించి పెట్టింది. నాటి నుంచి నేటి వరకు ప్రేక్షకులు, అభిమానులు చూపిస్తున్న అపారమైన ప్రేమాభిమానాలే తనను ఇండస్ట్రీలో ఇంతకాలం నడిపించాయని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం తొలి చిత్రమే కాకుండా, తన కుటుంబానికి ఎంతో ప్రతిష్టాత్మకమైన ‘మనం’ సినిమా కూడా ఇదే రోజున విడుదల కావడం విశేషమని నాగార్జున గుర్తుచేసుకున్నారు. తన తండ్రి, దివంగత నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు గారి చివరి చిత్రమైన ‘మనం’ 2014 మే 23న విడుదలైంది. ఒకే స్క్రీన్‌పై నాన్నతో కలిసి, అలాగే తన కుమారులు నాగచైతన్య, అఖిల్‌లతో కలిసి నటించే అరుదైన అదృష్టం ఈ సినిమాతోనే దక్కిందని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. భవిష్యత్తులో కూడా మరిన్ని మే 23లను అభిమానుల మధ్య ఇలాగే ఘనంగా జరుపుకోవాలని ఆశిస్తున్నట్లు కింగ్ నాగార్జున ఆకాంక్షించారు. ఈ మైలురాయిని దాటిన నాగార్జున ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి ‘కింగ్ 100’ అనే వర్కింగ్ టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో నాగార్జున పలు విభిన్నమైన గెటప్పులలో కనిపించబోతున్నట్లు సమాచారం. గతంలో నాగార్జున కెరీర్‌లో ట్రెండ్ సెట్టర్స్‌గా నిలిచిన ‘శివ’, ‘రక్షకుడు’, మరియు ‘కూలీ’ చిత్రంలోని స్టైలిష్ సైమన్ వంటి పాత్రలను గుర్తుకు తెచ్చేలా ఈ 100వ సినిమా సరికొత్త హంగులతో ఉండబోతోందని దర్శకుడు ఇటీవల వెల్లడించారు. నాలుగు దశాబ్దాలుగా వెండితెరపై అలరిస్తూ, సరికొత్త ప్రయోగాలతో దూసుకుపోతున్న కింగ్ నాగార్జునకు సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.



# మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్’గా వాసంతి జంట.. తట్టుకోలేకపోయిన నటరాజ్ మాస్టర్!

పక్కవారి జీవితంలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని చాలా మందికి ఆశ.. అందులోనూ సెలబ్రిటీలు రియల్ లైఫ్‌లో ఎలా ఉంటారో చూడాలని చాలామంది తహతహలాడుతుంటారు. వారందరి కోసమే ఎప్పటికప్పుడు కొత్త కొత్త రియాలిటీ షోలు పుట్టుకొస్తున్నాయి. అలా ఎక్కువమందికి దగ్గరైన షో బిగ్‌బాస్. ఈసారి కొత్తగా ‘మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్’ అనే షో తీసుకొచ్చారు. ఇది మాటీవీతో పాటు హాట్‌స్టార్‌లోనూ ప్రసారమైంది.




**10 వారాల రియాలిటీ షో**

శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ షోలో అనిల్ రావిపూడి, రాధ, లయ జడ్జిలుగా వ్యవహరించారు. సీరియల్స్, బిగ్‌బాస్ ద్వారా ఫేమస్ అయిన సెలబ్రిటీలను కంటెస్టెంట్లుగా ఎంచుకున్నారు. అలా 10 సెలబ్రిటీ జంటలను 10 వారాలపాటు ఒక మాన్షన్‌లో ఉంచారు. వారే మహేశ్- సాంద్రా, జాను- భాను, వాసంతి కృష్ణన్- పవన్ కల్యాణ్, నటరాజ్ మాస్టర్- నీతూ, నూకరాజు- ఆసియా, సంధ్య- బ్రిట్టో, హరిత- హరీశ్, ప్రియాంక జైన్- శివకుమార్, అంజలి - పవన్, సోనియా- సిద్ధు.

**విజేతగా వాసంతి జోడీ**

మధ్యలో అభిమానిక- ఆమిర్ దంపతులు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చారు. ఈ జంటల మధ్య ప్రేమ, నమ్మకం, సహనాన్ని పరీక్షించారు. ఎన్నో గేమ్స్ ఆడించారు. వాటన్నింటినీ దాటుకుని అందరికంటే బలమైన జంటగా నిలిచారు వాసంతి కృష్ణన్- పవన్ కల్యాణ్. ఈ జోడీ మ్యాడ్ ఫర్ ఈచ్ అదర్ ట్రోఫీ గెలవడంతో పాటు రూ.15 లక్షల ప్రైజ్‌మనీ అందుకుంది. రెండో స్థానంలో నూకరాజు, మూడో స్థానంలో మహేశ్, ఐదో స్థానంలో జాను దంపతులు నిలిచారు. మొదటి నుంచి గెలుపు నాదే అని ఫిక్సయిన నటరాజ్ మాస్టర్ నాలుగో స్థానానికి పరిమితమవడంతో హర్టయి ఫినాలే నుంచి వెళ్లిపోయాడు.

# బికినీ ఫొటోలపై ‘డ్రాగన్’ హీరోయిన్ ఆగ్రహం

కన్నడ హీరోయిన్ రుక్మిణి వసంత్ పేరు చెప్పగానే సంప్రదాయ పాత్రలే గుర్తొస్తాయి. అలాంటిది ఈమె స్విమ్మింగ్ పూల్‌లో బికినీ ధరించి ఫొటోషూట్ చేసిందని చెప్పి ఓ వీడియోతో పాటు కొన్ని ఫొటోలు వైరల్ అయ్యాయి. నిజంగానే రుక్మిణి ఇలా చేసిందా అని అంతా అనుకున్నారు. ఇప్పుడు సదరు బికినీ పిక్స్‌పై ?స్వయంగా రుక్మిణినే క్లారిటీ ఇచ్చింది. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. ‘ఏఐ సాయంతో సృష్టించిన నా ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరల్ కావడం నేను, నా టీమ్ గుర్తించాం. అవన్నీ ఫేక్. ఏఐతో తయారు చేశారని క్లారిటీ ఇస్తున్నాను. ఇలాంటివి క్రియేట్ చేయడం నిజంగా బాధ్యతారాహిత్యమే. అలానే మా వ్యక్తిగత గోప్యతని ఉల్లంఘించడమే అవుతుంది. దీన్ని నేను తీవ్రంగా పరిగణిస్తున్నాను. ఫొటోలని సృష్టించిన వాళ్లతో పాటు, సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న వారిపై సైబర్ క్రైమ్ ద్వారా చర్యలు మొదలుపెట్టాం. ఇలాంటి వాటిని పోస్ట్ చేయడం, షేర్ చేయడం లాంటివి మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను’ అని రుక్మిణి చెప్పుకొచ్చింది. రీసెంట్ టైంలో ఇలా జరగడం మరీ ఎక్కువైపోయింది. గతంలో పలువురు ఫొటోగ్రాఫర్లు.. వెనక వైపు నుంచి, అసభ్యకర యాంగిల్స్‌లో ఫొటోలు తీస్తున్నారని రుక్మిణితో పాటు పలువురు కన్నడ హీరోయిన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడిలా జరిగింది. యాంకర్ అనసూయకి కూడా ఇలానే జరగడంతో కేసు పెట్టింది. రుక్మిణి సినిమాల విషయానికొస్తే.. కన్నడలో చేసిన ‘సప్త సాగర ఎల్లో దాచే’ రెండు భాగాలతో పాటు ‘కాంతార’ సీక్వెల్ ఈమెకు మంచి గుర్తింపు తీసుకొచ్చాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో ‘డ్రాగన్’లో నటిస్తోంది. వచ్చే ఏడాది జూన్ 11న ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,